CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమదాంధ్ర

శివానందలహరి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీమదాంధ్ర
శివానంద లహరి

ఆంధ్ర పద్య తాత్పర్య సహితము.

ర చ యి త :

కవికిశోర, భక్త కవిరత్న, మధురకవి.

భాషాప్రవీణ

శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్య, ఎం. ఏ.,

ప్రధానాంధ్ర పండితులు

జిల్లా ప్రజా పరిషదున్నత పాఠశాల

పెద్ద తుంబళము.

ఆదోని మండలము – కర్నూలు జిల్లా.

ప్ర కా శ కు లు :

శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్యగారు, ఎం. ఏ.

శ్రీ లలితా కవితా నికేతనము

పె ద్ద తు ం బ ళ ము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమదాంధ్ర శివానంద లహరీ

ప్రథమ ముద్రణము : విభవ 1988

ప్రతులు : 3,000

హక్కులు — రచయితవి.

ముద్రాపకులు :

భక్త మహోదారులు.

ముద్రణ నిర్వాహకులు :

శ్రీ అన్నావఝ్ఝుల చంద్రవకౌళిగారు, ఎం. ఏ.

అర్థశాస్త్ర శాఖాధిపతులు

ఆదోని ఆర్ట్సు ఈ సైన్సు కళాశాల, ఆదోని.

ప్రతులకు :

శ్రీమతి దేవులపల్లి ప్రభావతిగారు

W/o. శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్యగారు

ప్రధానాంధ్ర పండితులు—జిల్లా ప్రజా పరిషదున్నత పాఠశాల

పెద్ద తుంబళము—(వయా) ఆదోని. కర్నూలు జిల్లా.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇయ్యది శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థిక సహాయముతో మత సంబంధమయిన పుస్తక ప్రచురణ సహాయ పథకము క్రిందఁ బ్రచురింపఁబడినది.

తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు తమ ఆర్. ఓ. పి. నెం. ఎడిట్ 6/1359/86 తేది 12-2-1988 ప్రకారము నా యీ "శ్రీ మదాంధ్ర శివానంద లహరీ" పుస్తక ప్రచురణార్థము ఆర్థిక సహాయమును మంజూరు చేసిరి. నా యీ గ్రంథ ముద్రణమునకు కారణ భూతులయిన తి. తి. దేవస్థానము వారికి కృతజ్ఞతాంజలులు. శ్రీ వేంకటేశ్వర దివ్య పదారవిందములకు సభక్తికముగా సాష్టాంగ దండ ప్రణామము లొనరించుచు, తి. తి. దేవస్థానముల కార్యనిర్వహణాధికారిగారికి, ఎడిటర్ గారికి సౌహార్దిక కృతజ్ఞతాభివందనముల సమర్పించుకొను చున్నాను.

— రచయిత.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తొలి పలుకు

శ్లో॥ శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణం
సూత్ర భాష్య కృతౌ వన్దే భగవన్తౌ పునః పునః.

భారతీయ సంస్కృతికిఁ బ్రాణతుల్యమగు వైదిక మతమునకు విశ్వ సాహిత్యమున విశిష్ట స్థానమును గల్పించి విశ్వ విఖ్యాత మొనరించినవారు వేదవ్యాస మునీంద్రులు, శ్రీ మచ్ఛంకర భగవత్పాదులు. అపౌరుషేయము లగు వేదముల సారమును బ్రహ్మసూత్రములలో నిబద్ధించి పరమ పురుషార్థ సాధనములుగా వేదవ్యాస మునీంద్రులు. ప్రవచింపగా వారి సిద్ధాంత మును శ్రీ మదాది శంకరులు బహుముఖముగా వ్యక్తీకరించి సుప్రతిష్ఠిత మొనరించిరి. ఇట్టి యసాధారణ మహా మేధాశక్తి, ప్రజ్ఞా పాటవములు, ననితర సామాన్యములు. ఇట్టి యద్భుత మేధాశక్తిగల మహా మనీషి మానవజాతి యందుద్భవించుట యరుదు.

ఈ జ్ఞాన భాస్కరుఁడు తన స్వల్ప జీవిత కాలమునందే యద్వైత దివ్య జ్ఞానదీధితులతో దేదీప్యమానముగాఁ బ్రజ్వరిల్లి యజ్ఞానాంధకారమును బారఁద్రోలినాడు. పాదచారియై యాసేతు హిమాచలముఁ బర్యటి.చి యద్వైతామృతము నందించినాడు, తన యలౌకిక ప్రతిభతో భాష్య త్రయము, ఉపదేశ సాహస్రి, ఆత్మ బోధ మున్నగు నసంఖ్యాకములగు గ్రంథముల రచించినాడు. శ్రీ మదాది శంకరులు శివానంద లహరి, సౌందర్య లహరి, మున్నగు గ్రంథముల భక్తి భావ బంధురములుగా రచి యించినాడు.

"శివానంద లహరి" – శ్రీమదాది శంకరాచార్య హృదయ శృంగ సంజనితమగు భక్తి కవితా భాగీరథి. వారి నోటి నుండి యప్రయత్నముగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నసమాన కవితా ధారతో భక్తి రసోజ్జ్వలితముగా వెలువడిన భక్తి కవితా ప్రవాహము. వారిందుఁ బరమేశ్వరుని భక్త్యావేశముతోఁ దన్మయత్వముతో మనోజ్ఞముగాఁ బలు విధముల వేనోళ్ళ గీర్తించిరి. ఇందలి శ్లోకములు ప్రసన్న భావ భాసురములు. శబ్దార్థాలంకార శోభితములు. లక్ష్యార్థ వ్యంగ్యార్థ రసభావ బంధురములు. ఇందుపమలు, ఉత్ప్రేక్షలు, రూపకములు, శ్లేషలు, నిందాస్తుతులు, ఉపాలంబనలు, సర్వత్ర సాక్షాత్కరించును. వారు తమ కవితా విశిష్టతను గూర్చి;

"సర్వాలంకార యుక్తాం సరల పదయుతాం
........కవితా కన్యకాం త్వాం గృహాణ"

అని శ్లిష్ట విశేషణముల ద్వారా కన్యకతోఁ జక్కగాఁ బోల్చి చెప్పినారు.

జగద్గురువులగు శ్రీమచ్ఛంకర భగవత్పాదులు రచియించిన యిట్టి శివస్తోత్ర రత్నముల నాంధ్రీకరించుట మహా సముద్రము నీదఁ బ్రయత్నించు నట్టి సాహస కార్యమే యగును. భగవత్ప్రేరణముతో, భక్తి భావ పూర్ణుఁడనై, విశుద్ధాత్ముఁడనై, నే రచియించిన యీ శ్రీ మదాంధ్ర శివానంద లహరి భక్త జనుల కానంద సంధాయక మగుచో నా కృషి ధన్య మగును. నే నిదివరలో రచియించిన "శ్రీ భద్రాద్రి శ్రీరామచంద్ర సుప్రభాతము" "శ్రీశైల మల్లికార్జున శతకములు" భక్త జనులకు నిత్య పఠనీయములై విశేష ప్రచారమునంది మిగులఁ బ్రసిద్ధి గాంచి యున్నవి. శ్రీ భద్రాద్రి శ్రీరామచంద్ర సుప్రభాతము రికార్డు గావింపఁబడి బహుళ ప్రచారము నంది భక్త జన ప్రశంసల నంది యున్నది.

చాతుర్మాస దీక్షా సందర్భమున 'కర్నూలు' పట్టణమునకు విచ్చేసిన శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు, శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు, పూజ్యపాదులు నగు జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములవారు, నా యీ "శివానంద లహరి" యాంధ్రానువాద విషయము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాలకించి యనుగ్రహించుటయు, పూజ్యపాదులు, జగద్గురు శ్రీ జయేంద్ర సరస్వతీ స్వాములవారు, నా యందనుగ్రహమును జూపి, యాదరముతో నా యీ పద్యముల నాలకించి, యనువాద విధానమునకు మిగుల నానందించుచు ననుగ్రహపూర్వకముగాఁ దమ యాశీస్సుల నభిప్రాయ రూపమున నందఁజేయుటయు నా పూర్వ పుణ్య ఫలముగా భావించు చున్నాను.

పూజ్యులు కళాప్రపూర్ణ డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, నా శ్రీశైల మల్లికార్జున శతకమునకు వలె నా యీ శ్రీమదాంధ్ర శివానంద లహరి పద్యముల నన్నింటినిఁ బరిశీలించి దయతోఁ దమ యభిప్రాయము నొసంగి యున్నారు. వారికి సౌహార్దిక కృతజ్ఞతాభి వందనముల సభక్తికముగా సమర్పించు కొనుచున్నాను. నా యీ గ్రంథ రచనమునఁ బ్రోత్సాహ మొసంగిన సహృదయ పండిత సుహృన్మణులకు సవినయముగా నమస్సుమాంజలుల సమర్పించు కొనుచున్నాను. నా యీ గ్రంథ ముద్రణమునకు హార్దికముగా నార్థిక సహకార మొనరించిన తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి, హార్దికముగా నార్థిక సహకార మొనరించిన భక్త మహోదారులకు కృతజ్ఞతాభినందనము లర్పించుచు శ్రీభ్రమరాంబికా మల్లికార్జునుల నైహికాముష్మికార్థము లందజేసి వారిఁ గాపాడవలసినదిగాఁ బ్రార్థించు చున్నాను. పూజ్యపాదులు శ్రీ మదాది శంకరాచార్యవర్యులు "శివానంద లహరి"ని శ్రీశైల పవిత్ర క్షేత్రమున రచించిరని ప్రతీతి. కావున నేనీ "శ్రీమదాంధ్ర శివానంద లహరి"ని శ్రీ శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జునుల దివ్య పదారవిందములకు సభక్తికముగా సమర్పించుకొను చున్నాను.

ఓం తత్సత్.

సర్వం శ్రీ పరమేశ్వరార్పణ మస్తు.

భక్త జన విధేయుఁడు

దేవులపల్లి చెంచు సుబ్బయ్య

ఎం. ఏ;

భాషాప్రవీణ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Chandramouleeswaraya Namaha.

Sri Sankara Bhagavadpadacharya Paramparagatha
his holiness Sri Kanchi Kamakoti Peetadhipathi

Jagadguru Sri Sankaracharya Swamigal
Srimatam : : Samsthanam
Kancheepuram – 631 502.

Camp : కర్నూలు. Date : 8-8-1983

శ్రీ జగద్గురు ఆది శంకర భగవత్పాదాచార్యులు మూడు రకముల గ్రంథములు అనుగ్రహించినారు.

1. భాష్య గ్రంథములు, 2. ప్రకరణ గ్రంథములు,

3. భక్తి స్తోత్ర గ్రంథములు.

భక్తి స్తోత్ర గ్రంథములలో రత్నముగా నుండేది "శివానంద లహరి" సంస్కృతములో నుండే యీ "శివానంద లహరి"ని తెలుఁగులో పద్య రూపకముగా శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్య శర్మ వ్రాసినది విన్నాము. వారి కవిత్వము ద్రాక్షాపాకముతో నలరారుచు మనోహరముగా నున్నది. ఈ మాదిరి గ్రంథములు చదివి పరమేశ్వరుని అనుగ్రహమును పొందఁ గలరని ఆశిస్తున్నాము.

ఇతి నారాయణ స్మృతిః

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అభిప్రాయము

కళాప్రపూర్ణ 18/4 R.T. బర్కత్పుర
డా॥ దివాకర్ల వేంకటావధాని, హైదరాబాదు–27.
ఎం. ఏ. (ఆనర్సు) పి. హెచ్. డి,

భాషాప్రవీణులు, భక్త కవిరత్న బిరుదాంకితులు నైన శ్రీ దేవుల పల్లి చెంచు సుబ్బయ్యగారు దయతో పంపిన "శివానంద లహరి" ఆంధ్రాను వాదమును పఠించితిని. జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు రచించిన అనేక స్తోత్రములలో శివానంద లహరీ, సౌందర్య లహరులు తలమానికములని చెప్పఁ దగినవి, ఆ జగద్గురు పుంగవులు వేదాంత విద్యయందు వలె కవితా కళల యందును కృతహస్తులు. వారు రచించిన శ్లోకములు లలిత పద ప్రయోగ సంపన్నములును భావనిర్భరములునై మహా కవులకుఁ గూడ సిగ్గు కలిగించుచుండును. వారు "శివానంద లహరి"నీ శ్రీశైల క్షేత్రమునకు వచ్చినప్పుడు రచించి యుండిరని ప్రతీతి,

"నేవే శ్రీ గిరి మల్లికార్జున మహాలింగం శివాలింగితం" ఇత్యాది వాక్యము లిందుకు తార్కాణములు. జగద్గురువు శివానంద లహరి కాంధ్ర మున నెన్నో యనువాదములు వివరణములు వెలువడినవి. వాని నెందరో భక్తులు ప్రీత్యాదరములతోఁ జదివి ఆనందించు చుందురు. వారి శ్లోకము లను యథాతథముగను, రస బంధురముగను ననువదింపఁ బూనుట కత్తి మీది సాము వంటిది, ఎంత సమర్థులు కావించిన యనువాదమైనను మూల మునకు దీటు కాజాలదు. అందును తెలుఁగున యతిప్రాసాది నియమము లుండుటచే ననువాదము చేయనెంచువారును గొంత క్లేశమునకు గురి కావ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లసి వచ్చును. అందుచే పఠితలు భావములను గ్రహించి మాత్రమానం దింపవలసి యుండును. సంస్కృతము తెలియని వారి కాభాష యందలి కావ్య కుసుమముల సౌరభము నాఘ్రాణించుటకు మార్గాంతరము లేదు.

'శివానంద లహరి' — యనగా నా మహాదేవుని తలంచి నప్పుడో భక్తి పారవశ్యమున భావనాకాశమున వీక్షించి నప్పుడో పొందు నానందము యొక్క ప్రవాహమని యర్థము. అందలి శ్లోకము లన్నియు భక్తి భావ సంపన్నములై అత్యంత హృద్యములుగా నుండును. శంకరులే "సర్వాలంకార యుక్తాం" అను శ్లోకమున నందలి గుణ సంపదను బేర్కొని యుండిరి. జ్ఞాన ప్రధాన వాదులైన శంకరులు భక్తి భరితమైన యిట్టి కావ్యమును వ్రాయుదురా యని కొందఱు శంకించు చుందురు. కానీ

"జ్ఞానా దేవహి కైవల్యమ్"

అని వారు విశ్వసించినను భక్తిని నిరసించి యుండ లేదు. వివేక చూడామణిలో—

"మోక్ష సాధన సామగ్ర్యాం భక్తి రేవ గరీయసి" యని వారు చెప్పి యుండిరి కదా!

శ్రీ చెంచు సుబ్బయ్యగారిదివఱకే పెక్కు కృతులు రచించి ప్రసిద్ధిం గాంచిన వారు. మీదు మిక్కిలి పరమ భక్తి సంపన్నులు. వారు తమ కవితా కౌశలమును భగవ దర్పితము చేయవలయునని కాంక్షించు వారు. "భక్త కవిరత్న" బిరుదము వారి యెడ మిక్కిలి అన్వర్థము. అందుచే వారు కావించిన అనువాదమును గూర్చి నేను వేఱుగా వ్రాయవలసిన అక్కఱ యుండదు. వారు సంస్కృతము నందలి శ్లోకములను భక్తిగో పఠించి యందలి భావములను జీర్ణము చేసికొని అనుభవించి యీ యనువాదము కావించి యున్నారు. వారి పద్యము లన్నియు ధారాళములై నిరర్గళ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గమనము గలిగి భక్తితోఁ జదువుకొనుట కనువుగా నున్నవి. మూలము నందలి భావములను సమగ్రముగా వెల్లడించుటకై వారు కావించిన యత్నము ప్రశంసనీయము. కాని తెలుఁగు పద్యములకున్న నియమములు సంస్కృతము నందలి సౌందర్యము నంతను అనువాదమున వ్యక్తీకరించుట కాటంకము కలిగించును. అచ్చటచ్చట వ్యర్థ పదములను వాడవలసి వచ్చును. శ్రీనాథాది మహా కవులకు మాత్రమే మూల శ్లోకములతో పోటీ చేయఁగల పద్యములు వ్రాయుట సాధ్యము. ఇంతకును ఇట్టి గ్రంథములలో భక్తికే ప్రాధాన్యము కాని అన్యమునకు కాదు కదా! అందుచే ఆ భక్తి కొఱకే యిట్టి గ్రంథములను జదువ వలయును. అట్టి భక్తి కవిగారి పద్యములలో పర బ్రహ్మమువలె సర్వాంతర్యామియై యున్నది, వారింకను కృషిచేసి రసవన్మనోహరములైన భక్తి కావ్యములు రచించి భక్త జనులకు తరణోపాయము చూపుదురని ఆశించు చున్నాను.

— దివాకర్ల వేంకటావధాని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ముద్రాపక భక్త మహోదారులు

శ్రీ రాయచోటి సుధాకర శ్రేష్ఠిగారు, ఆదోని.

శ్రీ టి. జి. వసంత గుప్తగారు, ఆదోని.

శ్రీ టి. జి. యం. నాగరాజుగారు, ఆదోని.

శ్రీ బి. ఆర్. దత్తాత్రేయ గౌడుగారు, బదినేహాల్.

శ్రీ బి. శివారెడ్డిగారు, బదినేహాల్.

శ్రీ బి. విశ్వనాథరెడ్డిగారు, ఆదోని.

శ్రీ హెచ్. తమ్మారెడ్డిగారు, ఆదోని.

శ్రీ హెచ్. బాబారెడ్డిగారు, ఆదోని.

శ్రీ పి. సూర్యనారాయణరెడ్డిగారు, జొహరాపురం.

శ్రీ డి. హనుమారెడ్డిగారు, జొహరాపురం.

శ్రీ జి. రాజగోపాల్‌గారు, ఆదోని.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ నాగరాల లక్ష్మినారాయణ శ్రేష్ఠి & సన్స్, ఆదోని.

శ్రీ కె. అశోక్‌నాథ్‌గారు, కాప్లే డ్రస్సెస్.

శ్రీ ఎన్. ఉమేద్‌మల్‌గారు, ఆదోని.

శ్రీ జె. గోపాలరావుగారు

Bhavani Textiles, ఆదోని.

శ్రీ కె. పకీరప్పగారు, ఆదోని.

శ్రీ ఇల్లూరు ప్రభాకర్‌గారు, కోసిగి.

శ్రీ బి. శివరాజ్ సింగ్, ఆదోని.

శ్రీ ఎల్. ఆంజనేయ వరప్రసాదరావుగారు, పెద్ద తుంబళం.

శ్రీ కె. హనుమంతరావుగారు, పెద్ద తుంబళం.

శ్రీ రాంపురం సీతారామిరెడ్డిగారు, రాంపురం.

శ్రీ పి. వెంకోబరావుగారు, ఆదోని.

శ్రీ జె. పి. శంకర సింగ్‌గారు, ఆదోని.

శ్రీ ఇల్లూరు శ్రీరాములుగారు, ఆదోని.

శ్రీ హెచ్. వెంకోబయ్యగారు, ఆదోని.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓం శ్రీ గురుభ్యో నమః

శ్రీ మచ్ఛంకర భగవత్పాదులు

క. శంకర పావన సత్పద
పంకజ మధుపాన మతికిఁ బ్రజ్ఞానిధికిన్
శంకర భగవత్పాదుల
కంకిత మయ్యెను హృదయ మకల్మష మగుచున్. 1

సీ. భారత సంస్కృతి ప్రాణమౌ వైదిక
మతము విశ్వమహిమోన్నత మొనర్చె
వ్యాస సత్సిద్ధాంత పరమార్థ తత్త్వమున్
వ్యక్తీకరించి భాష్యమ్మొనర్చె
బహువిధ నాస్తిక వాదముల్ ఖండించి
యద్వైత సిద్ధాంత మవని నిలిపె
ప్రవిమలా లౌకిక ప్రతిభా ప్రభావిత
భాష్య త్రయాదులఁ బరగ వ్రాసె.

గీ. ప్రౌఢ సద్భావ భాసిత భక్తి భరిత
భవ్య సుస్తోత్ర రత్నముల్ భక్తి వ్రాసె
నద్భుతాధ్యాత్మిక కృతుల నరయఁ గూర్చె
జ్ఞాన తేజుఁడు శంకరాచార్య గురుఁడు. 2

కం. అజ్ఞానాంధ విదూర
ప్రజ్ఞాన మహోఽవతీర్ణ భాస్కరుఁ డగుచున్
విజ్ఞానంద ప్రదుఁడై
ప్రాజ్ఞాద్వైతోపదేశ భాగ్యము నిచ్చెన్. 3

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉ. వేద పురాణ వాఙ్మయ వివేక విశిష్ట విభాస వ్యాస స
ద్వేద సుసార భూతముల విజ్ఞత సద్విధి సుప్రతిష్ఠుఁడై
వైదిక ధర్మ రక్షణముఁ బ్రాకట నాస్తిక ధర్మ ఖండనం
బాదర మొప్ప సల్పె గురువర్యుఁడు శంకరుడద్వితీయుఁడై. 4

మ. విమలాద్వైత మత ప్రబోధ మహిమన్ వేదాంత సద్బోధనన్
సుమనః ప్రస్తుత కీర్తి శంకరుఁడు సుశ్లోకుండు పాషండ ధూ
ర్త మతానీకములన్ జయించి యిల విధ్వంసమ్ముఁ గావించి ధ
ర్మ మహా పీఠము లిందు నిల్పె మత ధర్మం బెల్లఁగా
పాడగన్. 5

గీ. విశ్వ జనత కాధ్యాత్మిక భిక్షఁ బెట్టి
జాగృతంబును గావించి జగతి నంత
సత్య ధర్మ సంస్థాపనాచార్యవరుఁడు
శాశ్వతుండాయె శంకరాచార్య గురుఁడు. 6

గీ. ఆ "శివానంద లహరి" నింపారఁ జదివి
ప్రముఖ "సౌందర్య లహరి"ని భక్తిఁ జదివి
యహహా! భక్తి రసానంద లహరిలోన
నోలలాడని వారలీ నేలఁ గలరె? 7

గీ. పాదచారివై ధర్మ సంవర్ధనమ్ముఁ
జేయఁ దిరిగితి వాసేతు శీతనగము
భవ్య భవదీయ పాద సంస్పర్శ కతన
పావనంబాయె సద్గురూ! భారతంబు. 8

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉ. ఓయి! మహానుభావ! మహిమోన్నత సన్నుత సత్ప్రభావ! నీ
వే యుగమందుఁ బుట్టితివొ యిద్ధర మే మెరుగంగ లేముగా
నీ యసమాన బోధనలు నిర్మల ధర్మమహోపదేశ దీ
క్షాయుత ధర్మ రక్షణము శాశ్వతమయ్యెను లోకమందునన్. 9

గీ. శంకరాచార్యవర్య ప్రశస్త కృతియు
భవ్య సద్భక్తి భావ సంపన్నమైన
"శ్రీశివానంద లహరి"కేఁ జేసినట్టి
యాంధ్ర పద్యానువాదంబు నవధరించి. 10

గీ. కరుణ నాశీర్వదించిరి కంచి కామ
కోటి దివ్య పీఠాధిప గురువరులును
"చంద్రశేఖరేంద్ర" యతీంద్ర స్వామి వరులు
వర "జయేంద్ర సరస్వతి" పరమ గురులు
"శంకరానంద" యతులు ప్రసన్న మతిని. 11

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంకితము

కం. పావన మగు శ్రీగిరిపై
పావను డగు "శంకరుండు" పరమేశ్వరునిన్
సేవించు చుండి వ్రాసెను
త్రోవ "శివానంద లహరి" భువి భక్తాళిన్. 1

గీ. కాన యాంధ్రి సుందర మధురాను వాద
మాది దంపతు లా మంగళాకృతులును
శ్రీగిరి క్షేత్ర భాస్వరుల్ చిద్వికారు
లైన "భ్రమరాంబికా" "మల్లికార్జును"లకు
నంకితంబిత్తు నానందమందు చిటుల. 2

గీ. మధుర సుందర మందార మాల వోలె
అమల మల్లికా బిల్వపత్రాళి వోలె
రమ్య సౌవర్ణ రత్నహారంబు వోలె
అర్పణము సేతు శ్రీగిరీంద్రాలయులకు. 3

ఉ. ఆగమవేద్యులై జగము లన్నియు నిండిన విశ్వరూపులన్
శ్రీగిరి మల్లికార్జునుని శ్రీ భ్రమరాంబిక దివ్య మూర్తులన్
నే గతి యంచు నమ్మి కృతి నిర్మల భక్తిని నంకితంబుగా
బాగుగ నిచ్చెదన్ హృదయ పద్మ సమర్పణ సేయు
కైవడిన్. 4

—0—

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆచార్యదేవోభవ ।



జగద్గురు

శ్రీ మదాది శంకరాచార్యవర్య

పూజ్యభగవత్పాదులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గ్రంథకర్త :

కవికిశోర, భక్తకవిరత్న, మధురకవి :

శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్య, ఎం. ఏ.,

భాషాప్రవీణ.

ఉ॥ పావనరామచంద్రపదపంకజ సన్మధుపానలోలుఁడన్
పావనిపాదసేవకుఁడ భక్తిరసాంచితహృద్యపద్య స
ద్భావరసాన్వితాంధ్రవరభాసురసద్రచనాప్రియుండ నా
నా విధసంస్కృతాంధ్రరచనాపరనేష్టుఁడసుబ్బయాఖ్యుఁడన్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భాషా ప్రవీణ

శ్రీ దేవులపల్లి చెంచుసుబ్బయ్య, ఎం. ఏ.,

జననము : 25-2-1949

జన్మస్థలము : నరసాయపాలెం
షట్టిగొండపాలెం (మం) ప్రకాశం (జిల్లా)

తల్లిదండ్రులు : లక్ష్మీనరసమ్మ, వేంకయశర్మ గారలు

విద్యార్హతలు : భాషాప్రవీణ. ఎం. ఏ.,

ఉద్యోగము : ప్రధానాంధ్ర పండితులు.
జిల్లా ప్రజా పరిషదున్నత పాఠశాల, పెద్దతుంబళం.

బిరుదములు : 1. భక్తకవిరత్న 2. కవికిశోర 3. మధురకవి

—: రచనలు :—

1. శ్రీభద్రాద్రి శ్రీరామచంద్ర సుప్రభాతము.
(మాస్టరు రికార్డింగ్ కంపెనీ వారిచే రికార్డు చేయబడినది)
2. శ్రీశైలమల్లికార్జున శతకము.
3. ఆనంద సుధాలహరి.
4. శ్రీ మంత్రాలయ రాఘవేంద్రతీర్థగురు సుప్రభాతము.
5. శ్రీమదాంధ్ర శివానంద లహరి
6. శుభస్వప్నము
7. పల్లెల్లో వెన్నెల్లు
8. కవితా కదంబము.
9. శ్రీమద్రామాయణ కథా సుధాలహరి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వచనంలో

శ్రీ మద్భగవద్గీత

ప్రత్యేక విజ్ఞప్తి

ధన్యాత్ములైన ధర్మాత్ములారా !

సర్వోప నిషత్సారమైన భగవద్గీతా సారాన్ని శ్లోకరూపంలో అర్థం చేసుకోలేని వారికోసం, విశేషించి విద్యార్థులలో భక్తి జ్ఞాన, వైరాగ్య, కర్తవ్యకర్మాచరణాది సద్భావాలను యితోధికంగా వ్యాప్తం చేయడం ప్రధాన లక్ష్యంగా అందరికీ సుగమంగా బోధ పడే సరళమైన వచనంలో వ్యావహారిక శైలిలో శ్రీమద్భగవద్గీత ప్రచురించి విశేష ప్రచారం చేయదలచినాము. ఎట్టి లాభాపేక్ష లేకుండ ఈ ప్రసంగంలో విశేష కృషి చేసే మహా సంకల్పంతో ఉన్న మేము ఈ మహెలాద్యమానికి ప్రప్రథమంగా వైద్య సోదర సోదరీమణుల యొక్కయు, పారిశ్రామికవేత్తల యొక్కయు వ్యాపార సోదరుల యొక్కయు సంపూర్ణ సహకారాన్ని అర్థిస్తు న్నాము. 1988 శ్రావణ పూర్ణిమకు ప్రథమ ప్రచురణ వెలువడ గలదు.వార్షికోత్సవాల సందర్భంగా, ఉపనయన, వివాహ, గృహ ప్రవేశ, జన్మదినాది మహెూత్సవాల సమయాలలో ఈ ప్రతులను విశేషంగా వితరణచేసి ఆత్మకళ్యాణంతో లోకకళ్యాణాన్ని సాధించ వలసినదిగా కోరుతున్నాము.

పంచి పెట్టుకోదలచిన పుస్తకాల సంఖ్య		అందజేయ వలసిన ద్రవ్యం :
1000	—	రు. 6,000–00
500	—	రు. 3,500–00
250	—	రు. 1800–00
150	—	రు. 1,116–00

N. B. ద్రవ్యం అందిన నెల రోజులలో పుస్తకాలు అందజేయగలము

వివరాలకు : పురాణపండ రాధాకృష్ణ మూర్తి
జయశ్రీ టాకీస్ రోడ్ — రాజమండ్రి-4.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కవి వంశ పరిచయము

గీ. శ్రీ విలాజితు లౌదార్య చిత్తు లెపుడు
వేదవేద్యులు విజ్ఞులు విబుధవరులు
భవ్య సద్భక్తి భావ సంపన్ను లెపుడు
ప్రాజ్ఞులగు వారు దేవులపల్లి వారు. 1

గీ. అట్టి సద్వంశమందున నవతరించె
"చెంచు సుబ్బయ్య" సద్గుణ శ్రేష్ఠుఁ డగుచు
"లక్ష్మమాంబ"ను బత్నిగా లక్ష్మి వోలెఁ
బొంది సుతులను గాంచెను బొలుపు మీర. 2

గీ. అందు నగ్రజుఁ డాదిశేషాభిధుండు
తనర వేంకట సుబ్బావధాని మధ్య
వేంకయాఖ్యుఁడు నా తండ్రి పిన్న వాడు
మాన్యుఁ డనగ సుబ్రహ్మణ్య మహిత యశుఁడు. 3

గీ. పరమ సద్గుణవతి "లక్ష్మి నరసమాంబ"
నరయ నర్ధాంగ లక్ష్మిగా నాదరమున
రమణి జానకిఁ గొను శ్రీరాము వోలె
పరిణయంబాడె వేడ్క వైభవము మీర
విమల సౌశీల్య సౌజన్య వినయ ధనుఁడు
"వేంకయాఖ్యుండు" పూజ్యుండు విమల గుణుఁడు. 4

ఉ. దేవులపల్లి వంశ వర దివ్య సుధాంబుధి పూర్ణచంద్రులన్
బావన పార్వతీ రమణ భవ్య పదాంబుజ భక్తి సాంద్రులున్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గోవిదులైన "వేంకయ"ను గొల్చెదఁ దండ్రిని "నర్సమాంబిక"న్
భావము నందు మ్రొక్కెదను భక్తినిఁ దల్లినిఁ బుణ్యమూర్తినిన్. 5

గీ. అగ్రజుఁడ "చెంచు సుబ్బయా"హ్వయుఁడ నేను
మత్సహోదరు లిరువురు మాన్యగుణులు
"విశ్వనాథుఁడు" - విద్యావివేక ధనుఁడు
"రామలింగేశ్వరుఁడు" - యశోరాజితుండు
సోదరీమణుల్ "సుబ్బమ్మ" "సుబ్బలక్ష్మి". 6

గీ. సత్కృతిని వ్రాయ నన్ను బ్రోత్సాహపఱచి
భక్తిసద్భావ పూర్ణ సుస్వాంత యగుచు
నన్ని విధముల సహకార మరయనిచ్చె
సద్గుణోజ్జ్వల సౌశీల్య శాంత భావ నాదు పత్ని
"ప్రభావతి"- నయము గాను సుతుండు వర సద్గుణుఁడు
"శ్యామసుందరుండు". 7

ఉ. పాయక రామచంద్ర పద భక్తుఁడనై సుపవిత్ర మైన రా
మాయణ దివ్యకావ్యము సుమంగళ సుందరకాండ మాత్మఁబా
రాయణ మెప్డొనర్చుచుఁ బరాత్పరు నమ్మి ప్రపత్తితోడ నా
రాయణ నామసంస్మరణె ప్రాణముగా మది నమ్మియుంటినే. 8

గీ. మల్లికార్జున శతకంబు మహితగతిని
రమ్య "రామాయణ కథ" సంగ్రహముగ
తన్మయమున "నా నందసుధా లహరి"ని
మధురముగ వ్రాసి పేర్గాంచి "మధురకవి"గ. 9

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీ. భవ్య భద్రాద్రి వరరామ భద్రదేవ
సుప్రభాతంబు వ్రాసితి స్తోత్రఫణితి
సంస్కృతంబున సత్కవిజనులు మెచ్చ
మధుర సంగీత బద్ధమై మహితమయ్యె
"భక్త కవిరత్న" యని పిల్వ భక్త జనులు
"కవి కిశోరం"బుగా నెంచ కవి జనంబు. 10

ఉ. పావన రామచంద్ర పదపంకజ సన్మధుపాన లోలుఁడన్
పావని పాదసేవకుఁడ భక్తిరసాంచిత హృద్య పద్య స
ద్భావ రసాన్వితాంధ్ర వర భాసుర సద్రచనా ప్రియుండ నా
నావిధ సంస్కృతాంధ్ర రచనా పఠనేష్టుఁడ
"సుబ్బయాఖ్యుఁడన్". 11

—0—

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

ఓం శ్రీ పరబ్రహ్మణే నమః

శ్రీ మహాగణాధి పతయే నమః

శ్రీ గురుభ్యో నమః

శ్రీమదాంధ్రి

శివానందలహరి

శ్లో॥ కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటిత ఫలాభ్యాం భవతుమే
శివాభ్యా మస్తోక త్రిభువన శివాభ్యాం హృది పున
ర్భవాభ్యా మానంద స్ఫురదనుభవాభ్యాం నతిరియమ్. 1

శా. శ్రీమద్దివ్య కళాస్వరూపులును సుశ్రీచంద్ర సన్మౌళులున్
ప్రేమోదారతపః ఫలాకృతులు సంవిద్భక్తవాంఛా ప్రదుల్
శ్రీమద్భవ్యజగత్త్రయీ సుఖద సచ్ఛ్రేయస్కరుల్ హృద్భవుల్
వామానందకరుల్ శివాశివులు మత్ప్రావం తంబునం దుండెడున్. 1

తా. సకల విద్యా స్వరూపులు, తమ శిరంబులపైఁ జంద్రరేఖ లనలంకరించు కొనినవారు. పరస్పరము ప్రేమతోఁ గూడిన యారాధ్య దైవతములుగాఁ దామొనరించిన యుగ్ర తపస్సులకు ఫలముగా నర్ధనారీశ్వర మూర్తులై యుండువారు. తమను భజించువారల యోగ్యతకుఁ దగిన ఫలముల నిచ్చువారు, ముల్లోకముల యందలి వారలకు శుభములఁ బ్రసాదించువారు. ధ్యానించునపుడు మరల మరల హృదయమున గోచరించెడి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వారు ముముక్షువుల కానందస్ఫురణ రూపమున సాక్షాత్కరించు వారును నగు శివాశివులు. పార్వతీపరమేశ్వరులు నా హృదయమున నిత్యము నివసించు గాక! అట్టి సాంబ సదా శివులకు నాయొక్క నమస్కారము.

శ్లో॥ గళంతీ శంభో! త్వచ్చరిత సరితః కిల్బిషరజో
దళంతీ ధీకుల్యా సరణిషు పతంతీ విజయతామ్
దిశంతీ సంసార భ్రమణ పరితాపోపశమనం
వసంతి మచ్చేతో హ్రదభువి శివానంద లహరీ. 2

మ. వర లీలాద్భుత సద్విభూతి యుతమౌ త్వత్సచ్చరి త్రాంక ని
ర్ఝరిణిం బుట్టియుఁ బాప తాప రజమున్ సంహారముం జేసి ధా
సురధీ కుల్యన సాగి పారి భవమృచ్ఛో కావి సంతాపముల్
సరిగా నాశమొనర్చి మద్ధృదయ కాసారంబునుం జేరు నీ
పరమానంద సువీచికల్ స్థిరముగా వర్ధిల్లగా జేయుమా. 2

తా. ఓ ప్రభూ! శంకరా! మహాద్భుత లీలా విభూతి యుతమగు నీ చరిత్రమనెడి మహా నది నుండి స్రవించి పాఱుచు, పాపములని యెడి ధూళి కణముల నణచుచున్న యీ "శివానంద లహరి" బుద్ధియనెడి చిన్న కాలువగుండా ప్రవహించుచు జనన మరణరూప సంసార తాపమును శాంతి పఱచుచు నా హృదయమనెడి చెఱువులోఁ బడుచున్నది. ఈ "శివానంద లహరి" - సుస్థిరముగా వర్ధిల్లు నట్లు నుగ్రహింపుము.

శ్లో॥ త్రయీవేద్యం హృద్యం త్రిపురహర మాద్యం త్రినయనం
జటాభారోదారం చలదురగహారం మృగధరం
మహాదేవం దేవం మయి సదయ భావం పశుపతిం
చిదాలంబం సాంబం శివమతి విడంబం హృది భజే. 3

ఉ. వేద సువేద్యు నాద్యుఁ బురభేదిని హృద్యుని సత్త్రిలోచనున్
స్వాదు లసజ్జటాధరునిఁ బన్నగ భూషుఁ గురంగ పాణినిన్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మేదుర సత్కృపాన్వితు నమేయుని సాంబుని దేవ దేవునిన్
నాదు మదిన్ భజింతుఁ బశునాథు సదాశివు జ్ఞాన కారణున్. 3

తా. ఋగ్యజుస్సామములను మూడు వేదములచేఁ దెలియఁ దగినవాడు. సృష్టికి నాదియందుండు వాడు, స్థూల సూక్ష్మకారణ దేహముల హరించువాడు, హృదయా రవిందమున స్ఫురించువాడు. మూడు కన్నులు గలవాడు, గొప్ప జటాజూటమును ధరించినవాడు, సర్పహారములచే నొప్పువాడు, మృగమును హస్తమున ధరించినవాడు, అధికమగు దయతోఁ గూడినవాడు, అనంతుఁడు, పార్వతీ సమేతుఁడు, హాలాహల పానముచే మహా దేవునిగఁ గీర్తింపఁబడు వాడు, స్వరూపజ్ఞానమునకుఁ గారణభూతుఁడును సర్వజీవుల కధినాథుఁడును నగు పరమశివుని నా మదిలో భజించుచున్నాను.

శ్లో॥ సహస్రం వర్తంతే జగతి విబుధాః క్షుద్రఫలదాః
న మన్యే స్వప్నేవా తదనుసరణం తత్కృతఫలమ్
హరి బ్రహ్మాదీనామపి నికటభాజా మసులభం
చిరం యాచే శంభో! శివ! తవ పదాంభోజ భజనమ్. 4

ఉ. ఎందరు లేరు క్షుద్రఫల మిచ్చెడి దేవతలీ జగంబునం
దిందుధరా! స్మరింపఁ గలనేనియు వారలఁ దత్ఫలంబులన్
ముందుగ నా విరించి హరి ముఖ్యుల కందని త్వత్పదాశ్రయా
నందము పాదసేవనము నాకు లభింపగ నార్తి వేడెదన్. 4

తా. ఓ చంద్రశేఖరా! స్వల్పఫలముల నిచ్చు దేవత లీ జగంబు నందెందరో గలరు, ఆ దేవతలను గాని వారిచ్చు ఫలితములను గాని నేను గలనైనను దలంపను. ఎల్లప్పుడును మీ సన్నిధి యందుండు బ్రహ్మ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విష్ణ్వాది దేవతలకుగూడ దొరకని మీ పాదపద్మముల సేవ ననుగ్రహింపుము. నేనెంతో యార్తితో వేడుకొనుచున్నాను.

శ్లో॥ స్మృతౌ శాస్త్రే వైద్యే శకున కవితా గాన ఫణితౌ
పురాణే మంత్రే వా స్తుతి నటన హాస్యే ష్వచతురః
కథం రాజ్ఞాం ప్రీతిర్భవతి మయికోఽహం పశుపతే!
పశుం మాం సర్వజ్ఞ! ప్రథిత కృపయా పాలయ విభో! 5

చం. స్మృతి నిగమార్థ వైద్యనయ శిల్ప పటుత్వ కవిత్వ హాస్య సం
స్తుతి నటనంబులన్ శకున సుస్వర మంత్ర పురాణవిద్యలన్
జతురత లేనివాడ శివ! శంకర! విశ్వవిభుండ వీవు దు
ర్మతినిఁ బ్రియంబుఁ బొంద నసమర్థుఁడ నీ పశుతుల్యుఁ బ్రోవగన్
బతి విక నీవ కావె పశుపాలనఁ జేయుము భక్త వత్సలా. 5

తా. ఓ సర్వజ్ఞుఁడవైన విశ్వేశ్వరా! శంకరా! భక్తవత్సలా! నీవు సకల భూతములకు రాజువు. రాజును సంతోష పఱుపఁ గలిగిన యేవిద్యయు నాకుఁ దెలియదు. నేను స్మృతులు, శ్రుతులు, శాస్త్రములు, వైద్యము, నీతి శాస్త్రము, కవిత్వము, హాస్యము, స్తోత్రపాఠము, నటనము, శకునశాస్త్రము సుస్వరయుతమగు మంత్ర ప్రయోగము పురాణపఠనము మున్నగు కళల యందు దేనియందైనను నైపుణ్యము లేనివాడను. ఇంకఁ బ్రభువులకుఁ బ్రీతిపాత్రుండ నెట్లు కాగలను? ఈ పశుతుల్యుఁడనగు నన్ను బ్రోచి పశుపతివగు నీవు పశుపాలనఁ జేయుము. ఇది నీ కర్తవ్యము.

శ్లో॥ ఘటో వా మృత్పిండోఽప్యణు రపిచ ధూమోఽగ్ని రచలః
పటోవా తంతుర్వా పరిహరతి కిం ఘోర శమనమ్
వృథా కంఠ క్షోభం వహసి తరసా తర్కవచసా
పదాంభోజం శంభో ర్భజ పరమ సౌఖ్యం వ్రజ సుధీః. 6

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మ. సుమతీ! నీవికఁ దర్కవాదములలోఁ జోద్యంబుగా వాడు శ
బ్దము లాకుండయు మట్టిముద్ద యణువున్ దారంబు ధూమంబు వ
స్త్రము నంగారముఁ బర్వతంబు నిను నంత్యావస్థఁ దప్పింప యో
గ్యములే? వీడుము కంఠ శోష శివపాదాబ్జంబులన్ జేరుమా. 6

తా. ఓయి బుద్ధిమంతుఁడా! తార్కికుఁడా! నీవు తర్కవాదముల యందుపయోగించు శబ్దములు కుండ, మట్టిముద్ద, అణువు, దారము, ధూమము, వస్త్రము, అగ్ని, కొండ, మున్నగున వేవియైనను నిన్ను భయంకరమైన మృత్యువు నుండి తప్పింపఁ జాలవు. కష్టించి, వల్లించి వ్యర్థముగాఁ గంఠ శోషమేలఁ గలిగించు కొనియెదవు? శుష్కములగు తర్క వాక్యములను వదలి శివుని పాదారవిందముల నాశ్రయించి మోక్ష సుఖము ననుభవింపుము.

శ్లో॥ మనస్తే పాదాబ్జే నివసతు వచః స్తోత్ర ఫణితౌ
కర శ్చాభ్యర్చాయాం శ్రుతి రపి కథా కర్ణన విధౌ
తవ ధ్యానే బుద్ధి ర్నయన యుగళం మూర్తివిభవే
పర గ్రంథా న్కైర్వా పరమ శివ! జానే పరమతః 7

చం. పరమశివా! పదాబ్జముల భవ్య మనంబును స్తోత్ర గాన మం
దరయఁగ బల్కులున్ గరము లర్చన యందుఁ జెవుల్ వినంగ నీ
చరితము, బుద్ధి ధ్యానమునఁ జక్షువులున్ గనఁ ద్వత్స్వరూపమున్
స్థిరముగ నిల్చుఁగాక! జగతిన్ బరశాస్త్రము లెట్లు నేర్చెదన్? 7

తా. ఓ పరమేశ్వరా! నా మనస్సు నీ పాద పద్మముల యందును, బలుకులు నీ స్తోత్ర పఠనము నందును, గరములు నీ పూజ యందును, జెవులు నీ కథలు వినుట యందును, బుద్ధి నీ ధ్యానము నందును గన్నులు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నీ దివ్య మంగళ విగ్రహమును జూచుట యందును లగ్నములై యుండుఁగాక; ఇఁక నా వద్ద నే యింద్రియములు మిగిలియున్నవి? నే నితర గ్రంథములఁ బఠించి వేని ద్వారా పరమత మెరుంగుదును?

శ్లో॥ గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే
విశాలే శైలే చ భ్రమతి కుసుమార్థం జడమతిః
సమర్ప్యైకం చేత స్సరసిజ ముమానాథ! భవతే
సుఖే నావస్థాతుం జన ఇహ న జానాతి కి మహో!. 8

చం. పురహర! నీదు పూజ కయి పుష్పములన్ దగ నేకరింపగన్
స్థిరమతి నిర్జనాటవులఁ దిర్గుచుఁ జెర్వుల నీదు లాడుచున్
గిరులఁ జరించు చుందురిల ఖేదము వీడి హృదంబు జంబు నీ
చరణ యుగంబు పై నిడినఁ జాలు సుఖింపగ భక్తకోటికిన్. 8

తా. ఓ పురహరా! శంకరా! బుద్ధిహీనులు నీ పూజకై పూలు సేకరించుట కొఱకు జనసంచారము లేని యరణ్యముల యందుఁ దిరుగుచున్నారు. లోతగు చెరువుల యందు నీదులాడు చున్నారు, కొండల యందుఁ జరించుచున్నారు. ఎంత యవివేకము! తమ హృదయమను బద్మమును నీ పాదారవిందముల యందర్పించిన నిశ్చింతగా సుఖముగా నుండ వచ్చును గదా!

శ్లో॥ యథా బుద్ధి శ్శుక్తౌ రజత మితి, కాచాశ్మని మణిః
జలే పైష్టే క్షీరం, భవతి మృగతృష్ణాసు సలిలం
తథా దేవ భ్రాంత్యా భజతి భవదన్యం జడజనో
మహాదేవేశం త్వాం మనసి చ న మత్వా పశుపతే! 9

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చం. మనమున నీచ మానవుఁడు మానుగ శుక్తిని వెండి యంచు గా
జును వర సన్మణీంద్ర మనుచున్ దగఁ బైష్ట జలంబుఁ బాలుగా
ఘన మృగ తృష్ణ నీరమను కైవడి యన్యులనే భ్రమించి తా
ననయముఁ గొల్చు దేవతలటంచు మహాత్ముఁ డవంచెరుంగడే. 9

తా. ఓ పశుపతీ! మంద బుద్ధి యగు నీచ మానవుఁడు ముత్యపు చిప్పను వెండి యనియు, గాజు రాతిని మణి యనియుఁ బిండి నీళ్ళను బాలనియు, నెండ మావులను నీరమనియు, భ్రమించు నట్లుగా మహాదేవుఁడవైన నిన్నెరుంగక నితరులను దేవత లనుకొని భ్రమతో వారలనే సేవించుచున్నాడు.

శ్లో॥ నరత్వం దేవత్వం నగ వన మృగత్వం మశకతా
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాది జననం
సదా త్వత్పాదాబ్జ స్మరణ పరమానంద లహరీ
విహారాసక్తం చే ద్ధృదయ మిహ కిం తేన వపుషా. 10

చం. నరుఁడుగ నేని దేవతగ నాగము నైన మృగంబునైన సుం
దర వనమైన దోమగను ధారుణిఁ బక్షిగఁ గీట కంబుగన్
మరి పశువౌచుఁ బుట్టినను మాధవ! నామది త్వత్పదాబ్జ సం
స్మరణ ముదబ్ధివీచికల సంతతమున్ విహరింప ధన్యుఁడన్. 10

తా. ఓ పరమేశ్వరా! మానవునిగాఁగాని, దేవతగాఁ గాని, కొండగాఁ గాని, మృగముగాఁ గాని, వనముగాఁ గాని, దోమగాఁగాని, పక్షిగాఁగాని కీటకముగాఁ గాని, పశువుగాఁగాని, మరి యే జన్మమైనను నాకు సంభవించుఁ గాక; నా కెట్టి విచారమును లేదు. ఏ రూపమునందయినను నా హృదయము నీ పాదారవింద ధ్యానమని యెడి పరమానంద వీచికలలో విహరించుట

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యందు లగ్నమై యుండినచో ధన్యుఁడ నగుదును. అట్లయినచో నేజన్మ లభించిన నేమి?

శ్లో॥ వటు ర్వాగేహీ వా యతి రపి జటీ వా తదితరో
నరోవా యః కశ్చిద్భవతు భవ: కిం తేన భవతి
యదీయం హృత్పద్మం యది భవ దధీనం పశుపతే!
తదీయ స్త్వం శంభో! భవసి భవభారం చ వహసి. 11

చం. అరయగ బ్రహ్మచర్యము, గృహస్థ వనస్థ జటిత్వ మాదిగా
నరుఁడిలనే సదాశ్రమమునం జరియింపగ నేమియౌ? భవ
చ్చరణము లందు దద్హృదయ సార సమర్పణఁ జేయగా సదా
హర! భవభార మంతయుఁ బ్రియంబునఁబూ ల్తువు వానివాడవై. 11

తా. ఓ పశునాధా! హరా! మానవుఁ డేయాశ్రమమునకుఁ జెంది యుండిన నేమి? బ్రహ్మచారి, గృహస్థుఁడు, వానప్రస్థుఁడు, సన్యాసి, అవధూత మరెవరైన నేమి? విశేషమేమి యుండును? అతని హృదయారవిందము నీ పాదములకడ సమర్పించినఁ జాలును గదా! తన మనస్సు నీ యాధీనముఁ గావింపఁగలిగిచో నీవా క్షణము నందే వాని వాడవై వాని సంసార భారమంతయు భరించెదవు.

శ్లో॥ గుహాయాం గేహే వా బహి రపి వనే వాఽద్రి శిఖరే
జలే వా వహ్నౌ వా వసతు వసతేః కిం వద ఫలమ్
సదా యస్యైవాంతః కరణమపి శంభో! తవపదే
స్థితం చే ద్యోగోఽసౌ సచ పరమయోగీ చ స సుఖీ. 12

ఉ. నీ పద పంకజంబులను నిశ్చలమౌ గతి నంతరింద్రియం
బేపుగ నిల్ప యోగమగు నిట్టుల నిల్పినవాడె యోగి యౌ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నా పరమార్ధ సత్సుఖము నాతని కబ్బు గుహా గృహాద్రి బా
హ్యోపరి వహ్ని నీరముల నూరక నుండిన నేమి కల్గెడున్? 12

తా. ఓ శంకరా! అంతః కరణమును నిరంతరము నీ పాదారవింద ములయందు నిశ్చలముగా నుంచఁ గలుగుటయే నిజమైన యోగమగును. అట్లు నిలుపఁ గలిగిన వాదే నిజమైన యోగి యగును. ఆ పరమార్ధ మోక్ష సుఖ మాతని కబ్బును. అది లేకున్నచో మానవుఁడు కొండ గుహలలోఁ దిరిగినను, స్వగృహమందుండినను, బంచాగ్ని మధ్యమందుండినను, నీటి యందుండినను ఫలమేమి కలుగును?

శ్లో॥ అసారే సంసారే నిజభజన దూరే జడ ధియా
భ్రమంతం మామంధం పరమ కృపయా పాతు ముచితం
మదన్యః కోదీన స్తవ కృపణ రక్షాతి నిపుణః
త్వదన్యః కోవా మే త్రిజగతి శరణ్యః పశుపతే! 13

ఉ. సారవిహీనమైన హర! సద్భజనాదర దూరమైన సం
సార విచార చక్రమున సాగి చరించు జడుండ నంధుఁడన్
జేరగఁ దీయ దీనుఁడ విశిష్ట కృపార్హుఁడ ముజ్జగంబులన్
ఘోరి దయా శరణ్యుఁడవు పో పశునాధ! మరెవ్వరారయన్? 13

తా. ఓ పశుపతీ! శంకరా! సారరహితమై నీ భజనమునకు దూరముగా మానవులను నడుపునట్టి యీ సంసార విచార చక్రమున గ్రుడ్డి వాడనై తిరుగుచున్న మూఢుఁడను, దీనుఁడను నగు నేను నీచేఁ జేరఁ దీయఁ దగిన వాఁడను. నన్ను మించిన దీనుఁడు, నీ కృపకుఁ బాత్రుఁడైనవాడు మరి యొకడు నీకు లభింపడు. దీనులను రక్షించుటలో మిగుల చాతుర్యము, సామర్ధ్యమును గలిగిన ప్రభువవు. నీవు తప్ప ముల్లోకముల యందును మరియొకడు నాకు లభింపడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ ప్రభు స్త్వం దీనానాం ఖలు పరమబంధుః పశుపతే!
ప్రముఖ్యోఽహం తేషా మపి కిముత బంధుత్వ మనయోః
త్వయైవ క్షంతవ్యా శ్శివ! మదపరాధాశ్చ సకలాః
ప్రయత్నా త్కర్తవ్యం మదవన మియం బంధు సరణిః. 14

ఉ. దీన జనాప్తబంధుఁడవు దీన జన ప్రముఖుండ నే శివా!
ఏనిక బంధుభావమును నేమి వచింతు? శుభస్వరూప! నీ
వానిగఁ జూచి దోషములఁ బాపి క్షమించుము దీన రక్షకా!
ఔనిక బంధుపద్ధతిఁ బ్రయత్నముఁ జేయుట నీదు కార్యమా. 14

తా. ఓ శివా! నీవు దీనజనుల కాప్తబంధుఁడవు. నేను దీన జనులలో విశిష్టుఁడను. మన బంధుత్వము నేమని చెప్పఁగలను? దీనరక్షకుఁడవు శుభస్వరూపుఁడవగు నీవే నా దోషములను క్షమించి కాపాడవలయును. మన బంధుత్వ మర్యాదను గుర్తించి నన్ను రక్షించుటకుఁ బ్రయత్నముఁ జేయుట నీదు కర్తవ్యము సుమా!

శ్లో॥ విరించి ర్దీర్ఘాయు ర్భవతు భవతా తత్పర శిర
శ్చతుష్కం సంరక్ష్యం స ఖలు భువి దైన్యం లిఖితవాన్
విచారః కో వా మాం విశద కృపయా పాతి శివ! తే
కటాక్ష వ్యాపారః స్వయమపి చ దీనావన పరః. 15

శా. దేవా! బ్రహ్మశిరంబులన్‌గను కృపన్ దీర్ఘాయు వౌఁగాక! యీ
జీవ వ్రాతలలాట మందజుఁడె వ్రాసెన్ దైన్య కర్మంబులన్
నీవే నా పయి సత్కృపామృతమునున్ నిండార వర్షించుచున్
బ్రోవన్ భీతినిఁ బొందనేల? యిది నా పుణ్యంబు సర్వేశ్వరా! 15

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ దేవా! నాపయి నీ కుపేక్షాభావము లేదని తలంచితిని. కాని యిపుడది దోషమని భావించితిని. ఆ బ్రహ్మ వ్రాసిన "నీయొక్క పూజపై విముఖత్వము"ను, "దురాశపైఁ బిపాస"ను క్రూర లిపి ద్వయము నెందు లకుఁ దుడిచి వేయకుంటివి? నే నశక్తుఁడ వందువేమో? బ్రహ్మ దేవుని యైదవ తలను గొనగోటితోఁ ద్రుంచి యుంటివి కదా!

శ్లో॥ ఉపేక్షా నోచేత్ కిం న హరసి భవద్ధ్యాన విముఖాం
దురాశా భూయిష్ఠాం విధి లిపి మశక్తో యది భవాన్
శిర స్తద్వైధాత్రం న నఖలు సువృత్తం పశుపతే !
కథం వా నిరత్నం కర నఖ ముఖే నైవ లులితం,

ఉ. నాపయి నీ కుపేక్షయె కనంబడదంటిని కాని దోషమా
నా పరమేష్ఠి వ్రాసిన "త్వదర్చనపై విముఖత్వమున్" "మహా
పాప దురాశపై ఘన పిపాస"ను గ్రూర లిపి ద్వయంబునన్
బాప వదేమి? దేవ! యల బ్రహ్మ శిరంబును ద్రుంచి యుంటివే 16

తా. ఓ దేవా! నాపయి నీ కుపేక్ష భావము లేదని తలంచితిని. కాని యిపుడది దోషమని భావించితిని. ఆ బ్రహ్మ వ్రాసిన "నీ యొక్క పూజపై విముఖత్వము"ను "దురాశపైఁ బిపాస" యను క్రూర లిపి ద్వయము నెందులకుఁ దుడిచి వేయకుంటివి? నే నశక్తుఁడ నందువేమో. బ్రహ్మ దేవుని యైదవ తలను గొనగోటితోఁ ద్రుంచి యుంటివి కదా!

శ్లో॥ ఫలాద్వా పుణ్యానాం మయి కరుణయా వా త్వయి విభో!
ప్రసన్నేఽపి స్వామిన్! భవదమల పాదాబ్జ యుగళం
కథం పశ్యేయ మాం స్థగయతి నమ స్సంభ్రమ జుషాం
నిలింపానాం శ్రేణిర్నిజ కనక మాణిక్య మకుటైః 17

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. స్వామీ! పూర్వ సుపుణ్య భవ్య ఫలమో సంభావ్య బాంధవ్యమో
యేమో నేనెరుగన్ ప్రసన్నుఁడవుగా నెంతో కృపన్ శంకరా!
ప్రేమన్ బాద యుగంబుఁ జూప నెటులన్ వీక్షింతు? దేవాళి నీ
సామీప్యంబున నిల్చి స్వర్ణ మణి రాజత్కాంతిచేఁ గప్పినన్. 17

తా. స్వామీ! పరమ శివా! పూర్వ పుణ్య ఫల ప్రభావము వలనఁ గాని, అకారణ బంధుఁడవగు నీ సంభావ్య బాంధవ్యము వలనఁ గాని, నీ కృపా విశేషముచేఁ గాని, ప్రసన్నుఁడవై నీ పాద పద్మములను జూపినను నేను వాని నెట్లు చూప గలను? దేవతా సమూహ మంతయుఁ దమ రత్న కిరీటములతో నీ సామీప్యమున నిల్చి యహమహమికతో నీ పాదముల పైఁ బడి నా కడ్డమగు చున్నారు.

శ్లో॥ త్వమేకో లోకానాం పరమ ఫలదో దివ్య పదవీం
వహంత స్త్వన్మూలాం పున రపి భజంతే హరి ముఖాః
కియద్వా దాక్షిణ్యం తవ శివ! మదాశా చ కియతీ
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరిత దృశా. 18

శా. నీ వొక్కండవె కావె లోకములకున్ నిత్యంబు నానందమున్
దైవత్వం బపవర్గ సత్ఫలములన్ దాక్షిణ్యమున్ గూర్పగన్
దేవేంద్రాజ హరుల్ భజించుచు నినున్ దీపింత్రు నీ సద్దయా
భావం బెట్టిదొ? ప్రాప్తమెట్టిదొ? కృపాభావంబునన్ జూడవో? 18

తా. ఆనంద స్వరూపుఁడవగు ఓ మహాదేవా! చతుర్దశ భువనములకుఁ బరమఫలమగు మోక్షఫలమును దయతోఁ బ్రసాదించు మహానుభావుఁడవు నీ వొక్కఁడవే కదా? వైకుంఠ స్వర్గాది సౌఖ్యంబు లనుభవించు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నట్టి హరిబ్రహ్మేంద్రాది దేవతలు గూడా తమకు లభించిన దానితోఁ దృప్తి పడక నిరంతరము నిన్ను భజించుచునే యున్నారు. నీ కృపాభావ మెట్టిదో కదా! నా ప్రాప్తమెంతటిదో కదా! దయతోఁ దడిసిన చూపులతో నన్నెపు డనుగ్రహించెదవో కదా! నీ కృపావలోకనము ప్రసరించినచో నేను ముక్తుఁడ నయ్యెదను.

శ్లో॥ దురాశా భూయిష్ఠే దురధిప గృహ ద్వార ఘటకే
దురంతే సంసారే దురితనిలయే దుఃఖజనకే
మదాయాసం కిం న వ్యపనయసి కస్యోప కృతయే
వదేయం ప్రీతిశ్చేత్తవ ఖలు కృతార్థా వయ మపి. 19

మ. హర! సంసార మసార మా యధిప గేహద్వార మందుంచెడున్
దురితాపూర్ణము నాశ కున్నిలయమున్ దుఃఖాన్వి తంబౌఁ గదా!
స్థిర తద్బంధగతుండనై కుములు నా తీవ్రార్తినిన్ బావ పె
వ్వరి లాభంబున కిట్లు? ప్రీతి కలుగన్ స్వామీ! కృతార్థుఁడవే. 19

తా. హరా! ఈ సంసారము సార రహితమైనది. దుష్టులగు నా యధికారుల ద్వారముల కడఁబడి యుండునట్లు చేయును. సకల పాపములకు నిలయము. దురాశకు స్థానము. దుఃఖములతోఁగూడియుండును. ఇట్టి సంసారమునఁ జిక్కుకొని యున్న నా బాధల నేలఁ దొలగింపవు? ఇది యెవరి లాభము కొఱకు? నీవు నన్నుపేక్షించినందున నీ భక్తుఁడగు బ్రహ్మకే మైనా లాభము గలుగునా? భక్తవత్సలుఁడవగు నీకిది ప్రీతిఁ గలిగించినచో నేను గృతార్థుఁడనే కదా!

శ్లో॥ సదా మోహాటవ్యాం చరతి యువతీనాం కుచగిరౌ
నటత్యాశా శాఖా స్వటతి ఝుడితి స్వైర మభితః

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కపాలిన్! భిక్షో! మే హృదయకపి మత్యంత చపలం
ధృఢం భక్త్యా బధ్వా భవ భవ దధీనం కురువిభో! 20

మ. అరయన్ మోహమహాటవిన్ సుఖముగా నశ్రాంతమున్ దిర్గుచున్
దరుణీ పీన పయోధరాచలములన్ దారాడి నర్తించుచున్
హర! యాశావిటపంబులందె గురు హృద్వ్యాపార కీశున్ జలున్
బరగన్ భిక్షు! కపాలి! నీ వశమునన్ భక్త్యాప్తి బంధింపుమా! 20

తా. బ్రహ్మ కపాలమును భిక్షపాత్రముగా ధరించిన ఆది భిక్షూ! హరా! చంచలమగు నా హృదయమను కోతి మోహమను నరణ్యమున సదా తిరుగుచు దరుణుల స్తనములను గొండలపై నాట్యము జేయుచు నాశలను గొమ్మలపై దుముకు లాడుచు స్వేచ్ఛగా నటునిటు తిరుగుచున్నది. దానిని నేనదుపు జేయజాలకుంటిని. నీ కిచ్చివేయుదును. నీ భక్తియను త్రాటితో గట్టిగా బంధించి దాని నీ యధీనమునందుంచు కొనుము. నాకు దాని వలన బాధ తప్పిపోగలదు. భిక్షువగు నీకు బుష్కలముగా భిక్ష లభింపగలదు.

శ్లో॥ ధృతి స్తంభాధారాం దృఢగుణనిబద్ధాం సగమనాం
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివస సన్మార్గ ఘటితాం
స్మరారే! మచ్చేత స్ఫుటపటకుటీం ప్రాప్య విశదాం
జయస్వామిన్! శక్త్యా సహ శివగణై స్సేవిత విభో!. 21

సీ. అరయ ధృతి స్తంభ మాధారముగ గల్గి
భాసుర సుగుణ నిబద్ధ మగుచు
సత్పద్మ సహితమై సన్మార్గ ఘటితమై
చిత్ర విచిత్రమై శ్రేష్ఠమగుచు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విశదమై సగమన విహితమై స్పష్టమై
విమలమై రుచిరమై విపుల మగుచు
మహితమౌ మామక మానస పటకుటిన్
వేగఁ బ్రవేశించి వేడ్కమీర

గీ. పార్వతీ సతీ యుతుఁడవై శర్వ! శంభు!
ప్రమథ సద్గణ సేవలఁ బ్రమదమంద
సర్వ సౌఖ్యాప్తి వసియింపు స్వామి! నీవు
స్మరహరా! హర! పురహర, ఉరగహార! 21

తా. స్వామీ! సర్వ వ్యాపకుఁడవగు విభూ! విశ్వేశ్వరా! ఉరగ హార! త్రిపుర హరా! స్మర హరా! నీ గణములతో నీవు సర్వత్ర సంచరించు చుండుట కొక గుడార మవసరము. నా చిత్త మిపు డొక గుడారముగా నున్నది. దానికి ధైర్యమను స్తంభ మాధారము. అట మంచి గుణము లనియెడి త్రాళ్ళతో బిగింపఁ బడినది. అది మిగుల సుందరమైనది. వలయు చోటికిఁ దీసికొని పోవుటకు వీలైనది. తెల్లని వస్త్రముపై నాకర్షణీయముగాఁ జిత్ర విచిత్రముగాఁ బద్మములతో నలంకరింపఁ బడినది. యోగ్యమగు రీతి నేర్పఱచు కొనఁ దగినది. ప్రమథగణములతో సేవింపఁ బడుచుఁ బార్వతీ సమేతుఁడవై యుత్తమ మగు నా చిత్తమను బట కుటీరమునందు సుఖముగా వసియింపుము.

శ్లో॥ ప్రలోభాద్యై రర్థా హరణ పర తంత్రో ధనిగృహే
ప్రవేశోద్యుక్తస్సన్ భ్రమతి బహుధా తస్కర పతే!
ఇమం చేతశ్చోరం కథ మిహ సహే శంకర! విభో!
తవా ధీనం కృత్వా మయి నిరపరాధే కురు కృపాం. 22

ఉ. చోరపతీ! వశీకరణ శుష్క కుయుక్తి ధనంబుఁ జే కొనన్
గోరి చరించు చుండ ధని కోటి గృహంబులఁ జిత్తచోరుఁడున్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధీరత వాని దౌష్ట్యముల దీనుఁడ నే భరియింపఁ జాల నే
నేర మొనర్పఁ బ్రోవు దయ నీ వశమందున వానినుంచుచున్. 22

తా. చోరులకు నాయకుఁడ వగు నో శంకరా! నా చిత్తమను దొంగ పెక్కు విధములగు కల్లబొల్లి మాటలు చెప్పుచు ధనమునకై ధనికుల చిత్తమును వశపఱచుకొనుచు, వారి గృహములయందు సంచరించుచుండును. దీనుఁడ నగు నేను ధైర్యముతో వాని యాగడములను భరియింపఁ జాలను. వానిని నీ వశ మందుంచుకొని నిరపరాధినగు నన్ను దయతో రక్షింపుము.

శ్లో॥ కరోమి త్వత్పూజాం సపది సుఖదో మే భవ విభో!
విధిత్వం విష్ణుత్వం దిశసి ఖలు తస్యాః ఫల మితి
పునశ్చ త్వాం ద్రష్టుం దివి భువి వహన్ పక్షి మృగతా
మదృష్ట్వా తత్ఖేదం కథ మిహ సహే శంకర విభో! 23

మ. నిను బూజింతుఁ దదేక భావమున నే నిత్యంబు సౌఖ్యార్థినై
మనమం దా యజ విష్ణు సత్పదములన్ మారాంతకా! కోర ని
న్గన నాద్యంతముఁ బోవలెన్ ఖగమృగా కారంబులన్ దాల్చుచున్
నను గారుణ్యము తోడ బ్రోవుము స్థిరానందంబుఁ గల్పించుచున్.

తా. ఓ శంకరా! అనన్య భావముతో నిన్నారాధింతును. నాకుఁ బూజా ఫలముగా మోక్షానందమును బ్రసాదింపుము. కానీ బ్రహ్మ, విష్ణు పదములను మాత్రమీయకుము. వానిని నేను వాంఛింపను. వాని వలన నీ యాద్యంతములు చూచుటకు మరల వరాహముగనో, హంసగనో మారి వెదక వలసినదే కదా! నిన్ను గన్గొనఁ జాలక యా క్షుద్ర జన్మ వలనఁ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గలుగు నవమానమును సహియింపఁ జాలను. కావున బ్రహ్మ విష్ణు లోకానందముల కన్న నధికమైన సాయుజ్య ముక్తి యను బరమానందమును దయ చేయుము.

శ్లో॥ కదా వా కైలాసే కనక మణి సౌధే సహగణై
ర్వసన్ శంభో రగ్రే స్ఫుట ఘటిత మూర్ధాంజలి పుటః
"విభో! సాంబ! స్వామిన్! పరమ శివ! పాహీ"తి నిగదన్
విధాతౄణాం కల్పాన్ క్షణమివ వినేష్యామి సుఖతః 24

శా. కైలాసాచల కాంచనోజ్జ్వల లసత్కల్యాణ సౌధంబునన్
శైలాధీశ్వర సత్సుతాన్వితుఁడవై సాన్నిధ్యమందా గణం
బాలోకించుచు నుండ నంజలి శిరంబందుంచి "సాంబా! విభో!
పాలింపంచును బ్రహ్మ కల్పములు సంవాసంబుఁ గాంక్షించెదన్.

తా. పరమశివుని యావాస మగు కైలాస పర్వతమున మణిమయ మగు బంగారు మేడలోఁ బార్వతీ సమేతుఁడై. ప్రమథగణ పరివేష్టితుఁడై యున్న యా శంకరుని యెదుట తలపైఁ జేతులు జోడించుకొని విభో! సాంబా! స్వామీ! పరమశివా! రక్షింపుము అని సంస్తుతించుచు నా పరమానందములో మునిగి యనేక బ్రహ్మ కల్పముల నొక్కొక్క నిమేష కాలముగా నెప్పుడు గడుపుదునో కదా!

శ్లో॥ స్తవై ర్బ్రహ్మాదీనాం జయ! జయ! వచోభి ర్నియమినాం
గణానాం కేళీభి ర్మద కల మహోక్షస్య కకుది,
స్థితం నీలగ్రీవం త్రిణయన ముమాశ్లిష్ట వపుషం
కదా త్వాం పశ్యేయం కర ధృత మృగం ఖండ పరశుం॥ 25

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. కైలాసంబున బ్రహ్మ ముఖ్య సురసంఘం బెల్ల సేవింపగన్
గేళీలోల గణంబు నిల్వ మునులున్ గీర్తింపఁ గైవారముల్
నీలగ్రీవ! మహోక్ష పృష్ఠము పయిన్ నిన్గౌరి తాకంగ హే
లా లీలన్ మృగశూలముల్ కరము వెల్గన్నెప్డు గన్పింతువో? 25

తా. ఆ కైలాస పర్వతమున బ్రహ్మాది దేవతా శ్రేష్ఠు లొక వంక స్తోత్రములు జేయుచు సేవించు చుండగా ప్రమథగణము క్రీడలతో నానందముఁ గలిగించు చుండగా, మహర్షులు జయ జయ ధ్వానములతోఁ గీర్తించు చుండగా, నా మహా వృషభేంద్రముపై జగన్మాత యగు పార్వతి కౌగిలింతకుఁ జొక్కుచుఁ గరమున మృగ శూలములు వెలుగగా నీలకంఠుఁ డవు త్రినేత్రుఁడవగు నిన్నుఁ గన్నులఁ దనివితీర నే నెపుడు చూతునో కదా!

శ్లో॥ కదా వా త్వాం దృష్ట్వా గిరిశ! తవ భవ్యాంఘ్రి యుగళం
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్
సమాశ్లిష్యాఘ్రాయ స్ఫుట జలజ గంధాన్ పరిమళా
నలభ్యాం బ్రహ్మాద్యై ర్ముద మనుభవిష్యామి హృదయే. 26

ఉ. ఎప్పుడు చూచి నిన్ గిరిశ! ఎప్పుడు నీ చరణాబ్జముల్ శుభం
బొప్పగ నా కరబ్జముల నొయ్యనఁ బట్టి శిరంబుపై ముదం
బొప్పగఁ దాల్చి యద్దుకొనుచుందును గన్నుల హత్తుకొందు నిం
కెప్పుడు వక్షమందు హృది నింపుగ గంధముచే సుఖించెదన్. 26

తా. పర్వతశాయి వగు నో బరమశివా! నిన్ను గనులారఁ గాంచి శుభకరములగు నీ చరణ కమలములను నా కరయుగములఁ బట్టుకొని, శిరముపై నిడుకొని కన్నుల కద్దుకొని, హృదయమున హత్తుకొని, బాగుగాఁ గౌగలించుకొని వికసిత కమల సుగంధమును బోలిన నీ చరణ కమల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పరిమళము నాఘ్రాణించుచు, బ్రహ్మాదులకు సహితము లభింపని యానంద మును నా హృదయము నందెపు డనుభవింతునో కదా!

శ్లో॥ కరస్థే హేమాద్రౌ గిరిశ! నికటస్థే ధనపతౌ
గృహస్థే స్వర్భూ జామర సురభి చింతామణి గణే
శిరస్థే శీతాంశౌ చరణ యుగళస్థేఽఖిల శుభే
క మర్థం దాస్యేఽహం భవతు భవదర్థం మమ మనః 27

చం. కరమున హేమశైలమును గాంతువు చెంతఁ గు బేరమిత్రునిన్
పురహర! గేహమందు సురభూజము స్వర్మణి స్వర్గ ధేనువుల్
శిరమునఁ జంద్రుఁడుండగ విశిష్ట శుభంబులు నాశ్రయించి నీ
చరణము లందు నిల్వ శివ! స్వాంతము నిత్తు గ్రహింపు
కాన్కగన్. 27

తా. కైలాస వాసా! మహా దేవ! బంగారు కొండ నీ చేతియందు న్నది. మిత్రుఁడగు కుబేరుఁడు నీ ప్రక్కనే యున్నాడు. కోరిన కోరికలను దీర్చు కల్పవృక్షము, కామధేనువు, చింతామణి గణములు నీ యధీనములై నీ యింట నున్నవి. ఆహ్లాదకరుఁడగు చంద్రుఁడు భూషణముగా నీ శిరము నందున్నవాడు. సకల శుభములు నీ పదముల నాశ్రయించి యున్నవి. అట్టి నీకు నేనే కానుకల సమర్పింపఁగలను? నా చిత్తము నిచ్చెదను గాని దయతో గ్రహియింపుము.

శ్లో॥ సారూప్యం తవ పూజనే "శివ! మహాదేవే"తి సంకీర్తనే
సామీప్యం, శివ భక్తిధుర్య జనతాసాంగత్య సంభాషణే
సాలోక్యం, స చరాచరాత్మక తను ధ్యానే భవానీ పతే!
సాయుజ్యం,మమసిద్ధ మత్రభవతిస్వామిన్ కృతార్థోఽస్మ్యహం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. సారూప్యం బగు నీదు పూజనమునన్ సామీప్యమౌ సన్నుతిన్
గారుణ్యాంబుధి! నీదు భక్త జనసాంగత్యోక్తి సాలోక్యమౌ
నౌరా! నీ సచరాచరాత్మక తను ధ్యానాన సాయుజ్యమౌ
గౌరీ నాథ! చతుర్విధామృతములున్ గల్గెన్ గృతార్థుండనే. 28

తా. కరుణా సముద్రుడ వగు గిరిజానాయకా! నీ పూజయందు సారూప్యమును, నీనామసం కీర్తనమునందు సామీప్యమును, పరమ పవిత్రు లగు నీ భక్తులతోఁగూడి కథా కాలక్షేపము చేయునపుడు సాలోక్యమును, చరాచరాత్మజమగు నీ సృష్టినంతటిని నీ శరీరముగా ధ్యానించు నపుడు సాయుజ్యముక్తియును నాకు సిద్ధించినవి. చతుర్విధములగు ముక్తులు నా కీ జన్మ యందించటనే సిద్ధింపగా నా జన్మ సఫలమైనది. నేను ధన్యుఁడ నైతిని.

శ్లో॥ త్వత్పాదాంబుజ మర్చయామి పరమం త్వాం చింత యామ్య
న్వహం
త్వామీశం శరణం వ్రజామి, వచసా త్వామేవ యాచే, విభో
దీక్షాం మే దిశ చాక్షుషీం స కరుణాం దివ్యైశ్చిరం ప్రార్థితాం
శంభో! లోక గురో! మదీయ మనస స్సౌఖ్యోపదేశం కురు.29

మ. అరయన్ నీ పద పంకజంబులను నే నర్చింతు న శ్రాంతమున్
హర! నిన్ ధ్యాన మొనర్తు నార్తి శరణం బాశింతు యాచింతు నే
వరసద్వాక్కుల దివ్య కీర్తితము శశ్వత్సత్కృపా పూరమౌ
పరమానంద సుదృక్కులన్ సలుపవే బ్రహ్మోపదేశంబునన్.29

తా. ఓ సర్వ వాపకుఁడ వగు పరమేశ్వరా! నేను ప్రతి దినము నీ పాదార విందముల నర్చించు చున్నాను. నిన్ను నార్తితో ధ్యానించు చున్నాను. నీకు శరణాగతుఁడ నగుచున్నాను. సద్వాక్కులతో నిన్నర్థించు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చున్నాను. దివ్య కీర్తితములును, ప్రేమాన్వితములును, బరమానందముచేఁ బ్రసన్నములు నగు నీ కరుణా కటాక్షములను నాపైఁ బ్రసరింపఁజేసి జనన మరణ క్లేశములఁ దొలగించుచు బ్రహ్మోపదేశ మొనరింపుము.

శ్లో॥ వస్త్రోద్ధూత విధౌ సహస్ర కరతా, పుష్పార్చనే విష్ణుతా
గంధే గంధవహాత్మతాన్నపచనే బర్హిర్ముఖాధ్యక్షతా
పాత్రే కాంచన గర్భ తాస్తి మయిచే, ద్బాలేందు చూడామణే!
శుశ్రూషాం కరవాణి తే పశుపతే! స్వామిన్! త్రిలోకీ గురో! 30

చం. వసనము నీయ సూర్యునిగ, భవ్య సు మార్చన సల్ప విష్ణువై
వెస నల గంధవాహునిగ వేడుక గంధముఁ బూయఁ బాక మిం
పొసగ నొనర్ప నింద్రునిగఁ బొల్పుగ నర్ఘ్యము నీయ బ్రహ్మగాఁ
గొసరుచు సేవఁజేయ నినుగోరి భజింపగ నాకు సాధ్యమే? 30

తా. ఓ సర్వ వ్యాపకుఁడ వగు విశ్వేశ్వరా! చంద్రశేఖరా! నిన్ను నే నే విధముగా సేవింపఁ గలను? నీకు వస్త్రమును సమర్పింప వలయు ననిన వేయి చేతులు గల సూర్యుఁడను గావలయును. నిన్ను బుష్పములతో నర్చింపవలయుననిన సర్వవ్యాపకుఁడగు విష్ణువను గావలయును. గంధ సమర్పణమునకు గంధవహుఁడగు వాయువునుగా వలయును, వండిన యన్నమును నివేదించుటకు దేవేంద్రుఁడను గావలయును, అర్ఘ్యము నిచ్చుటకు హిరణ్యగర్భుఁడగు బ్రహ్మను గావలయు, వీరివ్యాపారము లన్నియు నాకు సమకూరిననే కాని విధ్యుక్తముగా నీ కుపచారములు చేయఁగలుగుదును.

శ్లో॥ నాలం వా పరమోపకారక మిదం త్వేకం పశూనాం పతే!
పశ్యన్ కుక్షిగతాన్, చరాచరగణాన్ బాహ్య స్థితాన్ రక్షితుం

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వామర్త్య పలాయ నౌషధ మతి జ్వాలా కరం భీకరం
నిక్షిప్తం గరళం గళేన గళితం, నోద్గీర్ణ మేవ త్వయా. 31

మ. ఉదరస్థాది చరాచరంబులను బాహ్యోపస్థితా ద్యార్యులన్
ముదమొప్పన్ గరుణింప భీకర విషంబున్ గంఠ మధ్యంబునన్
ద్రిదశుల్ బారుట కౌషధంబన వెసన్ మ్రింగం గ్రక్కంగ లే
కది లో నిల్పితి నీలకంఠ! యిది మాహాత్మ్యం బునున్ దెల్పెడున్.

తా. ఓ భూతనాథా! నీలకంఠా! నీ యుదరమున నిండి యున్న చరాచర ప్రాణి సమూహమును, వెలుపల నున్న సురలు మున్నగు జీవకోటినిఁ గాపాడుటకుఁగాను, బ్రహ్మాది దేవతలందరు బెదరి పారిపోవునట్లా నర్చి మిగుల భయంకరమైన యగ్నిజ్వాలలతో నంతట వ్యాపించిన హాలహల మును లోనికి మ్రింగక, బయట కుమియక నేరేడు పండువలె నుండగాఁ జేసి నీ కంఠబిలము నందుంచు కొంటివి. నీ మహా దేవత్వమును దెలుపుట కీ పరోపకారకమైన ఘన కార్యము చాలదా!

శ్లో॥ జ్వాలో గ్రస్స కలామ రాతి భయదః క్ష్వేళః కధం వా త్వయా
దృష్టః. కించ కరే ధృతః కరతలే, కిం పక్వ జాంబూ ఫలం
జిహ్వాయాం నిహితశ్చ సిద్ధ ఘుటికా, వా కంఠ దేశే భృతః
కిం తే నీలమణి ర్విభూషణ మయం శంభో! మహాత్మన్! వద. 32

మ. అనల జ్వాలలఁ గ్రక్కుచున్ సురల కత్యంతోగ్ర తీవ్రంబునౌ
ఘన కాకోలముఁగాంచి భీతిలక చేఁగై కొంటి జంబూ ఫలం
బన జిహ్వాగ్రము పైన సిద్ధ ఘుటికే యౌరీతి గంఠంబునం
దున వేనుంచితి వింద్రనీలమన నెంతో ప్రీతి లోకేశ్వరా! 32

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ సర్వజ్ఞుఁడవైన సర్వేశ్వరా! ప్రళయాగ్ని జ్వాలలు వెడలఁ గక్కుచు నమరులైన సురలకును మిగుల భయంకరమై, సర్వత్ర వ్యాపించిన హాలాహలమును నీ వెట్లు చూడఁ గలిగితివి? భయపడక చేతితో నెత్తియఱచేత నుంచుకొంటివి. అది సిద్ధు లుపయోగించు రసగుళికయా యేమి? మఱియును గంఠ ప్రదేశము నందుంచు కొంటివే స్వామీ! కంఠ భూషణ మగు నింద్ర నీల మాణిక్యముగా నీకుఁ దోచినదా యేమి? నీ మహా మహిమోపేత మయిన యనిర్వచనీయమగు దివ్యానుభూతినిఁ జెప్పవా తండ్రీ!

శ్లో॥ నాలం వా సకృదేవ దేవ! భవతస్సేవా నతిర్వ్యానుతిః
పూజా వా స్మరణం కథా శ్రవణ మప్యాలోకనం మాదృశాం
స్వామిన్నస్థిర దేవతాను సరణాయా సేన కిం లభ్యతే
కావా ముక్తిరితః కుతో భవతిచే త్కిం ప్రార్థనీయం తదా. 33

మ. నిను సేవించిన సన్నుతించిన నతిన్ భక్తిఁ బూజించినన్
నిను జిత్తంబున సంస్మరించిన శివా! నీ సత్కథా కర్ణనం
బొనరింపన్ భవదాకృతిం గనినచో మోక్షంబు సిద్ధింప నా
కును బ్రహ్మాదుల నస్థిరా మరులనే కోరంగ నే మయ్యెడున్? 33

తా. ఓ సకల భూతాధిపా! శంకరా! మా వంటి వారలు నిన్నొక పర్యాయమైనను సేవించినను, నీ కొక పరి నమస్కరించినను, నిన్నుఁ గీర్తించినను, నిన్నొక మారు పూజించినను, స్మరించినను, నీ మంగళకరములగు కథల నొక పరి వినినను, నీ దివ్య మంగళ విగ్రహము నొక పరి కనులారఁ గాంచినను జాలును. ఆ క్షణముననే మోక్షము సిద్ధించుచుండగా నశాశ్వతులగు బ్రహ్మాది దేవతల నారాధించిన నేమి కలుగును? (కాయిక, వాచిక, మానసికములగు నమస్కారము స్తోత్రము, స్మరణము,

CC-O. In Public Domain. Digitized by eGangotri

మున్నగు సేవలయందే యొకటి యేని మోక్షమునకు సంపూర్ణ సాధన మగును.)

శ్లో॥ కిం బ్రూమ స్తవ సాహసం పశుపతేః కస్యాస్తి శంభో, భవ
ద్ధైర్యం, చేదృశమాత్మన స్థితి రియం చాన్యైః కథం లభ్యతే?
భ్రశ్య ద్దేవగణం త్రసన్మని గణం నశ్య త్ప్రపంచం లయం
పశ్యన్ నిర్భయ ఏక ఏవ విహర త్యానంద సాంద్రో భవాన్. 34

శా. ఔరాః సాహస మద్భుతంబు ధృతియే యత్యంత చిత్రంబు సం
హారో గ్రస్థితి యన్య దుర్లభము బ్రహ్మాదుల్భ భీతాత్ములై
పారన్ మౌనిజనుల్ వణంక నశియింపన్ సర్వ విశ్వంబు నీ
వేరీతిన్ బ్రమదంబు నందుచును సంవీక్షింతు వో శంకరా! 34

తా. ఓ శంకరా! నీ సాహసము మిగుల నద్భుతమయినది. నీ ధైర్యము మిగుల నాశ్చర్యకరమైనది నేనే మని చెప్పఁ గలను? మహాప్రళకాలము నందలి నీ భయంకర స్థితి యన్యులకు దుర్లభమైనది. బ్రహ్మాది దేవతలు భీతితోఁ బారిపోవు చుండగా, మునిజనులు భయ కంపితులగుచుండగా, దృశ్య ప్రపంచమంతయు, నశియించి పోవుచుండగా, నీ వొక్కండలే నిర్భయముగాఁ బరమానంద పరిపూరుండవై యెటుల సంవీక్షించు చుంటివో కదా: నీకు సాటియగు వారు మరెవ్వరున్నారు.

శ్లో॥ యోగ క్షేమ ధురంధరస్య సకల శ్రేయః ప్రదో ద్యోగినో
దృష్టా దృష్ట మతోపదేశ కృతినో బాహ్యాంతర వ్యాపినః
సర్వజ్ఞస్య దయాకరస్య భవతః కిం వేది తవ్యం మయా
శంభోః త్వం పరమాంతరంగ ఇతి మే చిత్తే స్మరామ్య న్వహమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. యోగక్షేమధురంధరా! శుభకరోద్యోగంబునుం బూని దే
వా! గమ్యంబును జూప నైహికములా యాముష్మికార్థంబులన్
వేఁ గూర్పన్ హితబోధఁ జేతువు విభూ! విశ్వేశ! సర్వజ్ఞ! స
ద్భోగీంద్రాభరణా! స్మరింతుఁ బరమాప్తున్ నిన్నుఁ జిత్తంబునన్
వేగన్ బ్రోవు దయానిధీ! తెలియుదున్ వేద్యున్ స్థిరాద్యున్
నినున్. 35

తా. విశ్వేశ్వరా! మహాదేవా! భక్తుల యోగక్షేమ భారము వహించు వాడవు, వారలకు సకల శుభంబుల నొసంగు వాడవు, ఐహికాముష్మికార్థ సాధనములైన యుపాయముల నుపదేశించు వాడవు. సర్వ వ్యాపకుఁడవు. సర్వజ్ఞుఁడవు, కృపాకరుఁడవు, భోగి భూషణుఁడ వగు నిన్ను గూర్చి నేనేమి తెలిసికొనవలయును ? పరమాప్తుఁడ వగు నిన్ను నిత్యముఁ దలంతును.

శ్లో॥ భక్తో భక్తి గుణావృతే ముదమృతా పూర్ణే ప్రసన్నే మనః
కుంభే సాంబ! తవాంఘ్రి పల్లవ యుగం సంస్థాప్య సంవిత్ఫలం
సత్త్వం మంత్ర ముదీరయన్ నిజ శరీరాగార శుద్ధిం వహన్
పుణ్యాహం ప్రకటీకరోమి రుచిరం కల్యాణ మాపాదయన్. 36

శా. స్వామీ! దేహగృహాంగ శుద్ధి సలుపన్ సద్భవ్య హృత్కుంభమున్
బ్రేమన్ భక్తిగుణంబుఁ జుట్టి, సుఖ సంవిద్వారినిన్ నింపి త్వ
చ్ఛ్రీమత్పాద సుపల్లవాళి యలరన్ శ్రీ జ్ఞాన భాస్వత్ఫలం
బామోదంబున నుంచి సత్వగుణమంత్రామ్నాయ ముచ్చారణం
బా మీదన్ దగ సల్పి ముక్తి కిటు పుణ్యాహంబునేఁ జేసెదన్. 36

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. స్వామి! సాంబశివా! భక్తుండ నగు నేను నీ సదను గ్రహమను శుభమును గోరి ప్రతి దినము నా శరీరమను గృహమును బరిశుద్ధ మొనరించు కొనఁబుణ్యాహవాచనముఁ జేసికొందును. అందులకు నిర్మల మగు నా హృదయమను గలశమును భక్తియను దారము తోఁజుట్టి, యానందమను జలముతో నింపి, యందు నీ పాదములను బల్లవముల నుంచి, జ్ఞానమను నారికేళమును జేర్చి యిట్లుఁ గలశస్థాపన మొనరించి శుద్ధ స్వత్వ స్వరూప మగు శివమంత్ర ముచ్చరించుచు! సమ్మార్జనముఁ గావించు కొనుచుఁ బుణ్యాహవాచన మొనరించెదను. నాకు రుచిరమును, గళ్యాణకరమునగు మోక్షసుఖము లభించును.

శ్లో॥ ఆమ్నాయాంబుధి మాదరేణ సుమన స్సంఘా స్సముద్య న్మనో
మంథానం దృఢ భక్తిరజ్జు సహితం కృత్వా మథిత్వా తతః
సోమం కల్పతరుం సుపర్వ సురభిం చింతామణిం ధీమతాం
నిత్యానంద సుధాం నిరంతర రమా సౌభాగ్య మాతన్వతే. 37

మ. సుమనస్సంఘము వేదసాగరమునున్ జోద్యంబుగా భక్తి సం
యమ సద్రజ్జువుఁజుట్టి మానస సముద్య ద్భవ్యమంథాన ముం
చి మథింపన్ సురభూజమున్ సురభినిన్ జింతామణిన్ సోము ని
త్య మహానంద సుధన్ నిరంత సుసౌఖ్య శ్రీల సాధింతురే! 37

తా. దేవతలు మందరపర్వతమును గవ్వముగాఁజేసి, సముద్రమును మథించి కల్పవృక్షము, కామధేనువు, చింతామణి, అమృతము, చంద్రుఁడు మున్నగు వానిని సంపాదించినట్లు విద్వాంసులందరుఁ దమ మనస్సును గవ్వముగాఁ జేసుకొని భక్తియను దారమును జుట్టి వేదంబులని యెడి సముద్రమును మథింపగా నందుండి కల్పవృక్షము, కామ ధేనువు, చింతా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మణి వంటి వాడును, నిత్యానంద స్వరూపుఁడును, మోక్ష లక్ష్మి స్వరూపుఁడును నగు సోమేశ్వరుని, బొందుచున్నారు.

శ్లో॥ ప్రాక్పుణ్యాచల మార్గ దర్శిత సుధామూర్తిః ప్రసన్నశ్శివ
సోమ స్సద్గుణ సేవితో మృగధరః పూర్ణస్తమో మోచకః
చేతః పుష్కర లక్షితో భవతి చేదానంద పాథోనిధిః
ప్రాగల్భ్యేన విజృంభతే సుమనసాం వృత్తిస్తదా జాయతే. 38

మ. అరయన్ బూర్వసుపుణ్య పర్వత పథంబందుండి కన్పించు భా
స్వర కల్యాణ సుధాంశు మూర్తి శివుఁడున్ సారంగ సత్పాణియున్
బరిపూర్ణుండుఁ బ్రసన్నుఁడున్ దిమిరమున్ బాపన్ సమర్థుండు భా
సురుఁడా సద్గణ సేవితుండనఘుఁడా సోముండు హృద్వ్యోమగో
చరుఁడైనన్ బ్రమదాబ్ధిఁ బొంగ సుమనస్సద్వృత్తి వేఁగల్గెడిన్. 38

తా. పూర్వజన్మమునందు సంపాదించుకొనిన పుణ్యమను బర్వత మార్గమునఁ గనుపించు శుభకరుఁడగు నమృత మూర్తియును, నానంద స్వరూపుఁడును, సారంగ పాణియును, సర్వత్రవ్యాపించిన వాడును, స్వచ్ఛమైన వాడును, నజ్ఞానాంధకారమును బోగొట్టువాడును, ప్రకాశించు వాడును, ప్రమథగణ సేవితుఁడును, బాపరహితుఁడును నగు చంద్రుని వలె నుమా సహితుఁడగు సాంబశివుఁడు హృదయా కాశమున గోచరుఁడైనచో నానంద సముద్రముప్పొంగును, శుద్ధాంత రంగులగు విబుధుల చిత్తము రంజిల్లును.

శ్లో॥ ధర్మో మే చతురంఘ్రికః సుచరితః పాపం వినాశం గతం
కామక్రోధ మదాదయో విగళితాః కాలాస్సుఖావిష్కృతాః
జ్ఞానానందమహౌషధి స్సుఫలితా కైవల్య నాథే సదా
మాన్యే మానసపుండరీక నగరే రాజావతంసే స్థితే. 39

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. కైవల్యేశుఁడు రాజశేఖరుఁడు సత్కారుణ్య సమ్మాన్యుఁడున్
గావన్ మానస పుండరీకపురిఁ బ్రఖ్యాతంబుగా నేలగన్
బోవన్ బాపము గామముఖ్యరిపులున్ బూర్ణంబుగాఁ దొల్గగన్
సావిన్ ధర్మము నాల్గుపాదముల సంచారంబు సల్పంగ సౌ
ఖ్యావిష్కార గతిన్ ఫలించుగద! జ్ఞానానంద దివ్యౌషధుల్. 39

తా. కైవల్యాధి నాథుఁడును, గారుణ్యముచేఁ బూజింపఁదగిన వాడును, నగు రాజశేఖరుఁడు (శివుఁడు—చక్రవర్తి) హృదయారవింద మనెడి పురమున కధిపతియై పరిపాలించు చున్నాడు. ఆయన పాలనలో ధర్మధేనువు సత్య శౌచ దయా దానము లనియెడి నాలుగు పాదములతో నుత్తమ మగు విధమున నడచు చున్నది. పాపము నశించినది. కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యములు పూర్తిగాఁ దొలగి పోయినవి. సకల సౌఖ్యములు విలసిల్లగా భవ రోగములను బారఁద్రోలు జ్ఞానానంద మను దివ్య మహౌషధులు చక్కగా ఫలించినవి.

శ్లో॥ ధీ యంత్రేణ వచో ఘటేన కవితా కుల్యోప కుల్యాక్రమై
రానీతైశ్చ సదా శివస్య చరితాంభో రాశి దివ్యామృతైః
హృత్కేదార యుతాశ్చ శక్తి కలమా స్సాఫల్య మా తన్వతే
దుర్భిక్షాన్మమ సేవకస్య భగవన్! విశ్వేశ! భీతిః కుతః? 40

శా. ధీ యంత్రంబున స్తోత్ర కుంభములతో దీపింప నీ సత్కథా
పీయూషాబ్ధిని దివ్యవారి కవితావిర్భావ కుల్యాగతిన్
దాయన్ బూరము బారగన్ హృదయ కేదారంబులన్ భక్తి స
స్యాయంబుల్ ఫలియింప క్షామ భయమేలా నాకు విశ్వేశ్వరా! 40

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. హే భగవన్! విశ్వేశ్వరా! బుద్ధియను జల యంత్రమునకు స్తోత్ర వచసము లనియెడి కుండలను గట్టి నీ సచ్చరిత్రంబను మహా సముద్రములోని దివ్యామృతమును గవితావిర్భావ మను గాలువ ద్వారా హృదయ మను వరిమడిలోనికిఁ బ్రవహింపఁ జేయగా భక్తి యను సస్యము ఫలించు చున్నది. ఇక నాకు దుర్భిక్ష భయ మేల కలుగును?

శ్లో॥ పాపోత్పాత విమోచనాయ రుచి రైశ్వర్యాయ మృత్యుంజయ
స్తోత్ర ధ్యాన నతి ప్రదక్షిణ సపర్యా లోకనాకర్ణనే
జిహ్వా చిత్త శిరోఽంఘ్రి హస్త నయన శ్రోత్రై రహం ప్రార్థితో
మా మాజ్ఞాపయ తన్ని రూపయ ముహుర్మామేవ మామేఽవచః.

శా. పాపోత్పాతముఁ బాప సంపదలు సంప్రాప్తింప మృత్యుంజయా!
ప్రాపా నిన్నుతియింప నాలుక, తలంపన్ భక్తి చిత్తంబు, ని
న్నాపైఁ గూర్మి నమస్కరింప శిరము న్నర్చింప హస్తంబులున్
నా పాదంబులు నీ ప్రదక్షిణ విధిన్ దాల్పన్ గనుల్ నిన్గనన్
నీ పుణ్యార్థ కథల్ వినన్ జెవులు నన్నే కోరుఁ బాలింపుమా, 41

తా. ఓ మృత్యుంజయా! పాపముల వలనఁ గలుగు నుపద్రవములు దొలగుటకును, సంపదలు సంప్రాప్తించుటకును బరమేశ్వరుని స్తుతింపుమని నాలుకయును, ధ్యానింపుమని చిత్తమును నమస్కరింపుమని నా శిరస్సు, నీకుఁ బ్రదక్షిణముఁ గావింపు మని నా పాదములు, నిను బూజింపుమని నా కరములు, నిను దనివి తీరఁ జూడుమని నా కన్నులు, నీ దివ్య లీలలు వినుమని నా చెవులు, నను బ్రతిమాలు చున్నవి. నీ యాజ్ఞ లేనిచో నే నెట్లు తీర్పఁ గలను? నాకుఁ గర్తవ్యమును బోధింపుము. నాకు వాక్పటుత్వ మొసగి మూగ తనము లేకుండా చేయుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ గాంభీర్యం పరిఖాపదం, ఘన ధృతిః ప్రాకార, ఉద్యద్గుణ
స్తోమ శ్చాప్తబలం. ఘనేంద్రియ చయో ద్వారాణి దేహ స్థితః
విద్యా వస్తు సమృద్ధి రిత్యఖిల సామగ్రీ సమేతే సదా
దుర్గాతి ప్రియ! దేవ! మామక మనో దుర్గే నివాసం కురు. 42

శా. భర్గా! ధైర్యమె కోటగోడ. పరిఖాపాదంబు గాంభీర్య సం
సర్గంబౌ. సుగుణాళి వీరభటు లౌ. జ్ఞానేంద్రియా నీ కముల్
మార్గా ద్వారములౌ. సు విద్య ఘన సంపద్వస్తు సంవృద్ధి యౌ
దుర్గావల్లభ! నాదు చిత్త విలసద్దుర్గంబు నందుండు మా. 42

తా. దుర్గావల్లభా! మహాదేవ! నీవు దుర్గా ప్రియుఁడవు. నాకడ నొక శత్రు దుర్భేద్యమగు దుర్గము కలదు. దానికిఁ జుట్టును గల కోట గోడ ధైర్యము. అగడ్త గాంభీర్యము. వీరభట సంచయము సద్గుణ సమూహము. ద్వారములు చక్షురాదీంద్రియములు. సర్వ పదార్థ సంపత్తి పరమ శివ జ్ఞానము. ఇట్లు దుర్గ లక్షణ సమన్వితమగు నా మనో దుర్గమున సుస్థిరముగా నుండుము.

శ్లో॥ మాగచ్ఛ స్త్వ మిత స్తతో గిరిశ! భో మయ్యేవ వాసం కురు
స్వామిన్నాది కిరాత! మామక మనః కాంతార సీమాంతరే
వర్తంతే బహుశో మృగా మద జుషో మాత్సర్య మోహాదయ
స్తాన్హత్వా మృగయా వినోద రుచి లాభం చ సంప్రాప్స్యసి. 43

శా. స్వామీ! ఆది కిరాత! ఓ గిరిశ! సంచారంబు సల్పంగ నే
లా? మన్మానస కాననంబు సను గామాద్యంత రామిత్రులం
దామోహాది మృగంబులున్ దిరుగుగా నందందు వీక్షించుచున్
ప్రేమన్ వచ్చి వధించి యిష్ట ఫలమున్ వేటాడుచున్ బొందుమా!

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. స్వామీ! ఓ ఆది కిరాత! గిరిశ! నీ వేల యూరక యడవులందు సంచరించెదవు? నా హృదయారణ్యము నందుఁగామ క్రోధాదులను క్రూర మృగంబులు మెండుగాఁ దిరుగుచున్నవి. నీవు వానినిఁగాంచి వేటాడి వేట యందలి నీ యానందమును దీర్చుకొనుము.

శ్లో॥ కర లగ్న మృగః కరీంద్ర భంగో
ఘన శార్దూల విఖండనోస్త జంతుః
గిరిశో విశదాకృతిశ్చ చేతః
కుహరే పంచ ముఖోఽస్తి మే కుతో భీః? 44

చం. కరమునఁ గృష్ణసారమును గ్రాలగ నా కరిరాజ భేదియై
కరము వెలుంగ వ్యాఘ్రవరఖండనుఁడై సమ జీవ నాశుఁడై
గిరులఁ జరించుచున్ గిరులె గేహము గాగ సితాంగుఁడై మనో
వర గుహఁ బంచవక్త్రుఁడల భాసిలగా భయమేల నాకికన్? 44

తా. సింహమునకు మృగములు చేఁజిక్కుచుండును. శివుఁడు కరమున మృగములు ధరించెను. సింహము గజముల వధించును. ఈయన గజాసురుని సంహరించెను. అది వ్యాఘ్రములఁ జంపును, ఈయన వ్యాఘ్రాసురుని ఖండించెను, సింహమును గాంచి జంతువు లన్నియు భయపడి పారి పోవును. శివుని యందు జీవజాలమంతయు లయ మగును. వీరిరువురకు గిరులే నివాసస్థానము. హిమధవళ శరీరమును గలిగి యుండును, పంచ ముఖత్వ ముభయులకును గలదు. అట్టి మహా దేవుఁడు సింహము వలె నా హృదయ కుహరమునందు నివసించి యుండగా నాకు భయమేల యుండును?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ ఛందశ్శాఖి శిఖాన్వితై ర్ద్విజవరై స్సంసేవితే శాశ్వతే
సౌఖ్యాపాదిని ఖేదభేదిని సుధాసారైః ఫలై ర్దీపితే
చేతః పక్షిశిఖామణే! త్యజ వృథా సంచార మన్యై రలం
నిత్యం శంకర పాదపద్మ యుగళీ నీడే విహారం కురు. 45

ఉ. ఆరయ వేదపాదప లతాగ్రముపై ద్విజరాజ సేవ్యమున్
భూరి సుఖప్రదాయ కముఁ బుణ్య సుధారస సత్ఫలాఢ్యవి
స్ఫారము, శోకబేదనము శాశ్వత మా శివపాదపద్మ వి
స్తార మనోజ్ఞ నీడమున సద్గతి నుండుము హృద్విహంగమా! 45

తా. ఓ మానస విహంగ రాజమా! నీ వేల వ్యర్థముగా నందందుఁ దిరుగుచు నూరక శ్రమ పడియెదవు? శాశ్వతమును, సుందరమును, విస్తారము నగు శంకర పాదపద్మములను గూటి యందు సుఖముగా వసియించుచు విహరింపుము, అది వేదము లనియెడి మహావృక్షపు చిటారు కొమ్మలపై నున్నది. ద్విజరాజులచే సేవింపఁబడుచున్నది. మిగుల సుఖప్రదమైనది. అమృత ఫలములఁ గలిగి దుఃఖ నివారకమై యొప్పారుచున్నది.

శ్లో॥ ఆకీర్ణే నఖరాజ కాంతి విభవై రుద్యత్సుధా వైభవై
రాధౌతేఽపి చ పద్మరాగలలితే హంసవ్రజై రాశ్రితే
నిత్యం భక్తి వధూగణైశ్చ రహసి స్వేచ్ఛా విహారం కురు
స్థిత్వా మానస రాజహంస! గిరిజా నాథాంఘ్రి సౌధాంతరే. 46

ఉ. మానస రాజ హంసమ! ఉమాధవ సత్పద సౌధమందు స్వే
చ్ఛానిరతిన్ వసింపు మది సంతత భక్తమరాళ వాసమౌ
శ్రీనఖకాంతు లందుఁ బ్రసరించుచుఁ బెంచును దివ్యశోభ యం
దానవ పద్మరాగ రుచి యందమృతంబును సౌఖ్యమిచ్చెడున్, 46

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ మానస రాజహంసమా! నీవా పార్వతీ పతి పాదములను సౌధాంతరాళమునం దేకాగ్రముగా భక్తికాంతా సమేతవై స్వేచ్ఛావిహార ముతో వసియించుచు నానందింపుము. ఆ శివపాద సౌధమును, గోళ్ళపై నుండి ప్రసరించు దివ్యమగు ధవళకాంతులు ప్రకాశింపఁ జేయుచున్నవి. చంద్రశేఖరుని శిరస్సు పై నుండి ప్రసరించు చంద్రుని యమృత కిరణ ప్రసారము చేత నది పూయఁబడినది. పద్మముల వంటి రక్తిమ పద్మరాగ ములు పొదిగినటుల నలరారు చున్నది. అందెన్నియో భక్త మరాళము లాశ్రయించి వసియించు చున్నవి. ఆ హర చరణ సౌధమున నీ కన్ని సౌఖ్యములు సమకూరును.

శ్లో॥ శంభు ధ్యాన వసంత సంగిని హృదారామేఽఘ జీర్ణచ్ఛదా
స్రస్తాః భక్తిలతా చ్ఛటా విలసితాః పుణ్య ప్రవాళ శ్రితాః
దీప్యంతే గుణ కోరకా జప వచః పుష్పాశ్చ సద్వాసనా
జ్ఞానానంద సుధామరంద లహరీ సంవిత్ఫ లాభ్యున్నతిః. 47

మ. హర సద్ధ్యాన వసంత సంగ రుచిరంబౌ మద్ధృదా రామ మం
దురలన్ వే నఘ జీర్ణ పర్ణములు పుణ్యోద్భాస సత్పల్లవాం
కురముల్ శోభిల భక్తి వల్లరులుఁ బ్రాకన్ సద్గుణానీక భా
సుర సత్కోరకముల్ వెలుంగ జపవా గ్వృద్ధాంగ సద్వాసనా
వర పుష్పావళి గ్రాల జ్ఞాన సుఖ సద్భవ్యామృతాం చన్మరం
ద రసంబుల్ స్రవింప, జ్ఞాన ఫల సద్ధర్మా ప్తియుం గల్గెడున్. 47

తా. పూర్వ పుణ్య ప్రభావము వలన నా హృదయ మనెడి పూల తోటలో శివచింతన మనెడి వసంతఋతువు ప్రవేశించినది. పాపములను బండు టాకులు రాలిపోయినవి. పుణ్యములను జిగురుటాకులతో నవనవలాడుచు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భక్తి వల్లరి చక్కగా నల్లుకొనినది. వానిపై సద్గుణములు పూ మొగ్గలుగా బయలుదేరినవి. సత్కర్మ సంస్కారములను సద్వాసనలతో జప వచనము లను ప్రసూనము లుదయించినవి. జ్ఞానానందము లమృత మకరందము లుగాఁ బాఱుచున్నవి. బ్రహ్మ జ్ఞాన మనియెడి పండు పండినది. జీవితము ధన్యమైనది.

శ్లో॥ నిత్యానంద రసాలయం సురముని స్వాంతాంబుజాతాశ్రయం
స్వచ్ఛం సద్ద్విజ సేవితం కలుష హృత్సద్వాసనా విష్కృతం
శంభుధ్యాన సరోవరం వ్రజ మనోహంసావతంస! స్థిరం
కిం క్షుద్రాశ్రయ పల్వల భ్రమణ సంజాత శ్రమం ప్రాప్స్యసి. 48

శా. నిత్యానంద జలాశ్రయంబు, సురమౌనిస్వాంత పద్మాప్తమున్
సత్యంబున్ ద్విజ సేవితంబు, స్థిరమున్, స్వచ్ఛంబుఁ బాపౌఘ హృ
త్పరిత్యుత్థానముఁ బుణ్యకర్మ ఫలమున్ భర్గాంఘ్రి సద్భావనా
ప్రత్యగ్రాంబు సరస్సునన్ హృదయ చక్రాంగేంద్ర సౌఖ్యంబులన్
నిత్యంబందును క్షుద్రదేవసరసిన్ నీ వుండ నేలా యికన్. 48

తా. ఓ మానస రాజహంసమా! క్షుద్ర దేవతలను నీటి పడియల కొఱకు నీవేలఁ దిరుగుచు శ్రమ పడియెదవు? శాశ్వతానందమను నీటితో నిండి సురలయు, మునులయు హృదయములను బద్మములకు నిలయమై, నిర్మలమై. సద్ద్విజులను హంస శ్రేష్ఠములచే సేవింపఁబడుచుఁ బాపములఁ బార ద్రోలి సత్కర్మ సద్వాసనల పెడఁ జల్లుచు సత్యమై, స్వచ్ఛమై, సుస్థి రమౌ శివపాద ధ్యానమను మహా సరోవరమును జేరి హాయిగా విహరిం చుచు సుఖింపుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ ఆనందామృత పూరితా హర పదాంభోజాలవాలోద్యతా
స్థైర్యోపఘ్న ముపేత్య భక్తిలతికా శాఖోపశాఖాన్వితా
ఉచ్చైర్మానస కాయమాన పటలీ మాక్రమ్య నిష్కల్మషా
నిత్యాభీష్ట ఫలప్రదా భవతు మే సత్కర్మ సంవర్ధితా. 49

శా. ఆనందామృత పూరితంబు శివపాదాబ్జాల వాలోద్యతం
బా నవ్యంబగు భక్తి సల్లతయుఁ బెంపారంగ శాఖోప శా
ఖానూనంబుగ, స్థైర్య శాఖఁగొని, హృద్యత్కర్మసం వృద్ధమై
చీనన్ మానస కాయ మానమున వ్యాపింపంగ స్వచ్ఛంబుగా
నా నిత్యేష్ట ఫలప్రదం బగుచు దివ్యానందమున్ గూర్చులన్. 49

తా. ఆనంద మనెడి నీటితో నిండిన శివ చరణ కమలము లనెడి పాదునుండి బయలు వెడలిన భక్తి వల్లరి చిత్త స్థైర్య మనెడి పట్టుగొమ్మ పై కెగఁ బ్రాకి శాఖోప శాఖలుగా, విస్తరించి నా మనస్సనెడి ఎత్తైన పందిరి నెక్కి యంతట వ్యాపించినది. చీడ మున్నగు దోషములచే శిథిలము కాకుండా నిష్కల్మషమై సత్కర్మానుష్ఠానములను దోహద క్రియలచేఁ బెంపొంది నా మనోభీష్టమగు శాశ్వతఫలమును బ్రసాదించు గాక!

శ్లో॥ సంధ్యారంభ విజృంభితం శ్రుతిశిరస్థానాంత రాధిష్ఠితం
సప్రేమ భ్రమరాభి రామ మసకృత్సద్వాసనా శోభితం
భోగీంద్రాభరణం సమస్త సుమనః పూజ్యం గుణావిష్కృతం
సేవే శ్రీగిరి మల్లికార్జున మహాలింగం శివాలింగితం. 50

శా. సాయంకాల విజృంభణన్, శ్రుతిశిరస్థా నాంత రాధిష్ఠి తం
బై యొప్పన్, భ్రమరాను రాగ రుచిరంబై భవ్యసద్వాసనా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రేయస్కంబయి, భోగి భూషణమునై, శ్రీ సద్గుణావిష్కృతం
బై, యెప్డున్, సుమనస్సు పూజ్యమయి, హృద్యంబై శివాలింగిత
శ్రీయౌ, శ్రీగిరి మల్లికార్జున మహా శ్రీలింగమున్ గొల్చెదన్. 50

తా. ఈశ్లోకమున భ్రమరాంబికా సమేత శ్రీశైల మల్లికార్జున శ్రీ మహాలింగమునకును, మల్లికా వల్లీ సంయుతమగు నర్జున వృక్షమునకును, సాధర్మ్యము చక్కగాఁజెప్పఁ బడినది.

శివుఁడు సాయంకాలము నందుఁ దాండవ నృత్యముతో భక్తుల నానంద పఱచును. మల్లికా వల్లి సాయం సమయమున వికసించును. శివుఁడు శ్రుతిశిరస్సులగు నుపనిషత్తుల యందుండును. వాని ప్రసూనములు శ్రవణముల యందును, శిరస్సుల యందును నలంకారములుగా నుండును. మల్లికార్జునుఁడు భ్రమరాంబతోడను, అర్జున వృక్షము భ్రమరముల తోడను నలరారుచుండును. శివుడు సద్వాసనా సంస్కారములతో శోభిల్లుచుండును, దానికి సువాసనల యొక్క శోభ యుండును. భోగీంద్రుఁడు శివునకాభరణము, మహాభోగ వంతులకు దాని ప్రసూనము లలంకారములు, పరమేశ్వరుఁడు సర్వ దేవతల చేతను బూజింపఁబడువాడు, దాని పుష్పము లన్ని పుష్పముల కంటె మిగుల శ్లాఘనీయములు, మల్లికార్జునుఁడు సత్త్వము వలనఁ దెలియఁబడును. అది సత్పరిమళము వలనఁ దెలియనగును, భ్రమరాంబికచేఁ గౌగిలించుకొనఁ బడి, మల్లెతీగ యల్లుకొనిన మద్దిచెట్టు వలెనున్న శ్రీగిరి మల్లికార్జున మహాలింగమును భజించుచున్నాను.

శ్లో॥ భృంగీచ్ఛా నటనోత్కటః కరి మద గ్రాహీ స్ఫురన్మాధవా
హ్లాదో నాదయుతో మహాసిత వపుః పంచేషుణాచా దృతః
సత్పక్ష స్సుమనో వనేషు స పునస్సాక్షా న్మదీయే మనో
రాజీవే భ్రమరాధిపో విహరతాం శ్రీశైలవాసీ విభుః 51

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. భృంగీచ్ఛా నటనేష్టుఁడున్ గజమదాపేక్షుండు శ్రీ మాధవా
సంగాంకుండు, సునాద సంయుతుఁడు భాస్వత్పంచ బాణాదృతో
గ్రాంగుండున్ సుమనో వనాభిరతుఁడా యానంద సద్రూపియున్
శృంగారాభ మహాసితాంగుఁడును నా శ్రీశైల వాసుండు సం
సంగుండై భ్రమరాధిపుం దలరు మత్స్వాంతాబ్జ సంచారియై. 51

తా. శ్రీమచ్ఛంకర భగవత్పాదులు భ్రమరాంబికా పతిని భ్రమర పతిగా నిరూపించి తన మానస కమలము నందు విహరింపుమని వేడుకొను చున్నాడు.

భృంగీశ్వరుని యిచ్ఛానుగుణ్యముగా నాట్యము చేయుటలో నిమగ్న మగు వాడును, ఆడ తుమ్మెద యిష్టానుసారముగాఁ బ్రవర్తించునదియును, గజాసురుని మదమణగించిన వాడును, గజముల మద జలమును గ్రహించు నదియును, మోహినీ రూపమున నున్న మాధవుని యందాహ్లాదము గల వాడును, వసంతము నందాహ్లాదము గలదియును, ప్రణవనాద ప్రతి పాద్యుఁ డైన వాడును, ఝుంకార నాదముతోఁ గూడినదియును, మన్మథుని బాణ మునకు గురియైన వాడును, మన్మథుని పరివారము నందున్నదియును, విబుధ రక్షణము నందభిమానము గల వాడును, పుష్ప వనము నందభి మానము గలదియు, సచ్చిదానంద స్వరూపుఁడును, ఆనందముతోఁ గూడి నదియును. సుందరమగు ధవళ శరీరము గలవాడును, సురుచిరమగు నల్లని శరీరము గలదియు, శ్రీశైలమున భక్తుల ననుగ్రహింప లింగ స్వరూపమున నున్నట్టియు. నగు భ్రమరాంబికా పతియగు భృంగశ్రేష్ఠము నా మానస కమలమును జేరి నిత్యము విహరించుఁ గాక!

శ్లో॥ కారుణ్యామృత వర్షిణం, ఘన విపద్గ్రీష్మచ్ఛిదా కర్మఠం
విద్యా సస్య ఫలోదయాయ సుమనస్సంసేవ్య మిచ్ఛా కృతిమ్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నృత్యద్భక్త మయూర మద్రి నిలయం, చంచజ్జటా మండలమ్
శంభో! వాంఛతి నీలకంధర! సదా త్వాం మే మన శ్చాతకః. 52

మ. కరుణా దివ్య సుధాసువర్షిణి విపత్కాలోష్ణసం ఛేదియున్
బరవిద్యా ఘన సస్య సత్ఫలము, గూర్పన్ సద్బుధా రాధ్యుఁడున్
వర కామాకృతి, నృత్యదూర్జిత మహా భక్తావళీకే కియున్
గిరి సంవాసి, చలజ్జటా ధరుఁడునున్, గీర్తింప నా నీల కం
ధరునిన్ మద్ఘన చిత్త చాతకము నిత్యం బార్తి వాంఛించెదున్. 52

తా. శంకధరా! నీలకంఠా! దయామృతమును వర్షించు వాఁడును, ఆ పదలనెడి గ్రీష్మ తాపమును జల్లార్చు సామర్ధ్యము గలవాడును, విద్య యను పైరు యొక్క ఫలమగు బ్రహ్మానందానుభవ సత్ఫలము నాశించు విబుధులచే సేవింఁబడు వాడును కోరిన రూపముఁ దాల్చువాడును, నాట్యముఁ జేసెడి భక్తులనెడి నెమళ్ళచేఁబరివేష్టింపఁ బడిన వాడును, గిరియఁదు వసియించువాడును, చలించు జటామండలము గలవాడును నగు నా నీల కంధరుని నా హృదయమను చాతక పక్షి యార్తితో నిత్యము వాంఛించు చున్నది.

శ్లో॥ ఆకాశేన శిఖీ సమస్త ఫణినాం నేత్రా కలాపీ నతా
నుగ్రాహీ ప్రణవోపదేశ నినదైః కేకీతి యో గీయతే
శ్యామాం శైలసముద్భవాం ఘనరుచిం దృష్ట్వా నటంతం, ముదా
వేదాంతోప వనే విహార రసికం తం నీలకంఠం భజే. 53

ఉ. వ్యోమముచే శిఖీ యనగ, భోగి సునాయకుచేఁ గలాపియై
యా మహనీయ సత్ప్రణవ మాదరణ న్నుపదేశమున్ దగన్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రేమను సల్పి భక్తులకు విస్తరనాదము చేత కేకియై
శ్యామల సద్ఘనాథ, వరశైలజఁగాంచి నటించు చుండు నా
స్వామినిఁ గొల్తు, నా యుపనిషద్వన చారిని నీల కంఠునిన్. 53

తా. నెమలి శిఖండముఁ గలిగి 'శిఖి' యనియు, కలాపముఁ గలిగి 'కలాపి' యనియు, 'కేకా' - ధ్వని చేయునది, కనుక 'కేకి' - యనియుఁ బిలువఁబడెను. అటులనే నీవును ఆకాశము చేత శిఖియు, వాసుకి చేతఁ చేతఁ గలాపియు, భక్తానుగ్రహార్థమైన ప్రణవనాదము చేతఁ గేకియునైతివి. అది పర్వతమున జనియించిన మేఘ కాంతినిఁ గాంచి యానందముతో నృత్యము చేయును. నీవు హిమగిరి యందుదయించిన ఱలద కాంతితో నొప్పు శ్యామలాంబను గాంచి యానంద తాండవమును సలుపుదువు. నెమలి యుద్యానవన సంచారమొనరించును. నీవు యుపనిషదుద్యాన వనమున నానంద సంచార మొనరింతువు. నీలకణ్ఠ శబ్ద ముభయార్థకమే కదా।

శ్లో॥ సంధ్యా ఘర్మదినాత్యయో హరికరాఘాత ప్రభూతానక
ధ్వానో వారిద గర్జితం దివిషదాం దృష్టిచ్ఛటా చంచలా
భక్తానాం పరితోష బాష్ప వితతి ర్వృష్టిర్మయూరీ శివా
యస్మి న్నుజ్జ్వల తాండవం విజయతే తం నీలకంఠం భజే. 54

శా. సాయంవేళ నిదాఘతాపహర వర్షాకాలమై, విష్ణువే
వాయింపన్, బ్రభవించు నానక మహాధ్వానంబు సద్గర్జితం
బై, యానిర్జర వీక్షణచ్ఛటలు హృద్యద్భవ్య విద్యుత్తునై
యా యానంద స దశ్రు ధారలట భక్తాపేక్ష్యమౌ వృష్టిగా
నై, యాగౌరి మయూరియై నిలువ, నృత్యం బుద్ధతిన్ జేయ జే
జే యంచున్ నతి నీల కంఠు నెపుడున్ జిత్తంబునన్ గొల్చెదన్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. సాయంకాలము గ్రీష్మ తాపమును హరియించు వర్షాకాలము. శ్రీహరి వాయించు మృదంగ ధ్వనులే యుఱుములు ఆకాశమునుండి చూచుచున్న దేవతల చూపులే మెఱుపులు. భక్తుల యానంద బాష్ప ధార దారావృష్టి. పార్వతి యాడు నెమలి. ఇట్లు పరమానందముతోఁ దాండవ నృత్యము నుద్ధతితో సలుపు నా నీలకంఠుఁ డగు పరమ శివుని సద్భక్తితోఁ జిత్తము నందు వినుతింతును.

శ్లో॥ ఆద్యాయామిత తేజసే శ్రుతిపదై ర్వేద్యాయ, సాధ్యాయతే
విద్యానంద మయాత్మనే త్రిజగత్సం రక్షణోద్యోగినే
ధ్యేయా యాఖిల యోగిభి స్సురగణై ర్గేయాయ మాయావినే
సమ్య క్తాండవ సంభ్రమాయ జటినే సేయం నతి శ్శంభవే. 55

శా. ఆద్యున్ భాసుర దివ్య తేజు శ్రుతి వాక్య జ్ఞేయు సాధ్యున్ మహా
విద్యానందమయాత్మునిన్ భువన సం విత్త్రాణ సంప్రీతునిన్
వేద్యున్ యోగి జనైక చింత్య శివరూపున్ దేవ స ద్గేయునిన్
హృద్య త్తాండవ సంభ్రమున్ జటిన తిన్నేఁ గొల్తు మాయావినిన్.

తా. ఆద్యుఁడును, ప్రకాశించు దివ్యమగు తేజస్సు గలవాడును, వేద వేద్యుఁడును, సకల సాధనములచే సాధింపఁబడు వాడును, జ్ఞానానంద స్వరూపుఁడును, ముల్లోకములను సంరక్షించుట యందు సంప్రీతి కలవాడును, దెలియఁ దగిన వాడును, యోగిజన ధ్యేయుఁడును, శివ స్వరూపుఁడును, దేవగణములచేఁ గీర్తింపఁ బడువాడును, మనోహరముగాఁ దాండవ మొన రించుట యందుఁ దొందర కలవాడును, జటా జూట శోభితుఁడును, చిచ్ఛక్తితోఁ గూడిన వాడును, గల్యాణకరుఁడును నగు పరమ శివుని నమస్క రించుచుఁ గొలిచెదను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ నిత్యాయ, త్రిగుణాత్మనే, పురజితే, కాత్యాయనీ శ్రేయసే
సత్యాయాది కుటుంబినే, ముని మనః ప్రత్యక్ష చిన్మూర్తయే,
మాయా సృష్ట జగ త్త్రియాయ, సకలామ్నాయాంత సంచారిణే,
సాయం తాండవ సంభ్రమాయ, జటినే, సేయం నతి శ్శంభవే. 56

మ. పుర విధ్వంసిని, నిత్యునిన్, త్రిగుణ సంపూర్ణాత్ము గౌరీ మనో
హరు, నా యాది కుటుంబినిన్, ముని మనః ప్రత్యక్ష చిన్మూర్తినిన్,
హరు, మాయా సృజితాద్య సద్భువను వేదాంతాంగ సంచారిణిన్
బరు, సత్తాండవ సంభ్రమున్ శివుని సంప్రార్థింతునే సన్నుతిన్. 56

తా. త్రిపుర హరుని, శాశ్వతముగా నుండు వానిని, త్రిగుణ స్వరూపిని, గాత్యాయనీ మనోహరుని ఆది కుటుంబిని, జ్ఞాన రూపమున మునులు మనముల గోచరించు వానిని, హరుని, మాయ వలన ముల్లోకములఁ గల్పించు వానిని, ఉపనిషత్తుల యందు సంచరించు వానిని, దాండవ నృత్యమందుఁ బరమానంద మొందు వానిని, నమస్కారముఁ జేయుచుఁ బ్రార్థింతును.

శ్లో॥ నిత్యం స్వోదర పోషణాయ. సకలా నుద్దిశ్య విత్తాశయా
వ్యర్థం, పర్యటనం కరోమి, భవత్సేవాం నజానే విభో!
మజ్జన్మాంతర పుణ్యపాక బలత స్త్వం శర్వ సర్వాంతర
స్తిష్ఠస్యేవహి తేన వా పశుపతే! తే రక్షణీయోఽస్మ్యహమ్. 57

ఉ. స్వోదర పూరణార్థమిటు లుర్విని నందర నాశ్రయించి య
ర్థాదర పూర్ణ చిత్తమున వ్యర్థమొనర్చుచు జీవితంబు నీ
పాద సరోరుహార్చనము భక్తినిఁ బాసి చరించు చుంటినే
నాదగు పూర్వపుణ్యమున నన్నిలఁ బ్రోవగ నీవ యుంటివే. 57

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. దేవా! విశ్వవ్యాపకా! నా యుదరపోషణ నిమిత్తము, ధనలోభముతోఁ గూడిన చిత్తముతో ధనికుల నెందరినో యాశ్రయించి, నా జీవితమును వ్యర్థమొనర్చుకొనుచు, నీ పాదారవిందార్చనమును, నీ పదభక్తిని వదలి యూరకఁ దిరుగు చుంటిని. నా పూర్వపుణ్య ఫలము వలన సర్వాంతర్యామి వగు నీవు నాయంతరంగమునఁ బంచకోశవిలక్షణుఁడ వై యున్నావు. పశువు నగు నేను పశుపతి వగు నీచే రక్షింపఁదగిన వాడను గదా!

శ్లో॥ ఏకో వారిజ బాంధవః క్షితి నభోవ్యాప్తం తమో మండలం
భిత్వా లోచన గోచరోఽపి భవతి త్వం కోటిసూర్య ప్రభః
వేద్యః కిం నభవస్యహో ఘనతరం కీదృగ్భవే న్మత్తమ
స్తత్సర్వం వ్యపనీయ మే పశుపతే! సాక్షాత్ప్రసన్నో భవ. 58

శా. దేవా! వారిజబాంధవుండొకడె సుదీప్తిన్ మహా ధ్వాంతము
న్నీ విశ్వాంతర భూ నభస్థలముల న్నింతేని బోఁద్రోలుచు
న్నావిర్భావము నొందునింక శతకోట్యాదిత్య దీప్తుండవై
నీవే నాదు తమస్సుఁద్రుంచి దయతో నిత్యంబుఁ గాన్పించుమా. 58

తా. దేవా! ఓ పరమేశ్వరా! వారిజబాంధ వుండగు సూర్యుఁడొక్కఁడే భూమ్యాకాశముల నావరించుకొని యుండు గాఢాంధ కారమును బోగొట్టి లోచన గోచరుఁడగు చున్నాడు. శతకోటి సూర్యకాంతితోఁ బ్రకాశించు నీవేల నాకుఁగనుపింప కున్నావు? దట్టముగా వ్యాపించి యున్న నాలోని యజ్ఞానాంధకారమును బోఁద్రోలి ప్రసన్నుఁడవై నిత్యము నాకు సాక్షాత్కరింపుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ హంసః పద్మవనం సమిచ్ఛతి యథా నీలాంబుదం చాతకః
కోకః కోక నద(ప్రియం ప్రతి దినం చంద్రం చకోర స్తథా,
చేతో వాంఛతి మామకం పశుపతే! చిన్మార్గ మృగ్యం విభో!
గౌరీనాథ! భవత్పదాబ్జ యుగళం కైవల్య సౌఖ్య ప్రదమ్. 59

చం. కమల వనంబు హంసయును, గాలపయోదముఁ జాతకంబు నా
కుముదమనః ప్రియంకరుఁ జకోరము భాస్కరుఁ జక్రవాకమున్
బ్రమదము తోడఁ గోరు గతిఁ బాయక నీ పద పంకజంబులన్
విమల సుఖప్రదంబులను వీడదు నాదు మనంబు శంకరా! 59

తా. ఓ శంకరా! హంస కమల వనమును, చాతక పక్షి వర్షా కాలము నందలి నల్లని మేఘమును, చకోర పక్షి చంద్రుని మిగుల నానందముతోఁ గోరునట్లు, నుపనిషద్వేద్యమై, కైవల్య సౌఖ్య మొసగునట్టి, నీ పాదార విందములను నా హృదయ మాకాంక్షించుచు వీడకున్నది.

శ్లో॥ రోధస్తోయహృతః శ్రమేణ పథికశ్ఛాయాంతరో ర్వృష్టితో
భీతః స్వస్థగృహం, గృహస్థ మతిథిర్దీనః ప్రభుం ధార్మికం
దీపం సంతమసా కులశ్చ, శిఖినం శీతా వృత స్త్వం తథా
చేత స్సర్వభయాపహం వ్రజ సుఖం శంభోః పదాంభోరుహమ్. 60

ఉ. తోయహృతుండు దీరమును ద్రోవనఁ బాంథుఁడు చెట్టు నీడనున్
బాయక వర్షభీతుఁడల స్వస్థ గృహంబును దీనుఁడున్ నయ
శ్రీయుత ధార్మికాధిపుని శీత సమావృతుఁ డగ్నినిన్ దమోఽ
పాయుఁడు దీపమున్ వెలగి స్వాంతమ! కోరెడి రీతి నీవు స
చ్ఛ్రియము లంద శంకర విశిష్ట పదాబ్జము లాశ్రయింపుమా! 60

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. ఓ మానసమా! జల ప్రవాహమునఁ గొట్టుకొని పోవువాడు తీరమును, మార్గమున బాటసారి యలసటచేఁ జెట్టు నీడను, వర్షము వలన భయపడిన వాడు సుఖకరమైన యింటిని, దరిద్రుఁడు నీతిమంతుఁడును, ధర్మాత్ముఁడునైన ప్రభువును, జలికి భయపడిన వా డగ్నిని, అతిధి గృహస్థుని, చీకటి యందుండువాడు దీపమును, వెదకి యాశ్రయించునట్లు, సంసార మందలి సకల భయములఁ బోగొట్టి సుఖమును, మోక్షమును, బ్రసాదించునట్టి శంకరుని దివ్య పదారవిందముల నాశ్రయింపుము.

శ్లో॥ అంకోలం నిజబీజ సంతతి, రయస్కాంతోపలం సూచికా,
సాధ్వీ నైజ విభుం. లతాక్షితి రుహం, సింధుస్సరి ద్వల్లభమ్
ప్రాప్నోతీహ యథా తథా పశుపతేః పాదారవింద ద్వయం
చేతో వృత్తిరుపేత్య తిష్ఠతి సదా సా భక్తి రిత్యుచ్యతే. 61

మ. తన బీజావళి యూడుగున్, సతియు భర్తన్. సింధువా సాగరున్
దనరన్ వల్లి సుశాఖి, సూదియును బ్రాప్తంబౌ యయస్కాంత మిం
పొనరన్ బొందెడి రీతి దివ్య పశునాథో దాత్త పాదాబ్జముల్
మనమే చేరియు నిల్వ భక్తి యని సంభావింపరే యార్యులున్. 61

తా. ఊడుగు గింజలు పండి నేల రాలి వర్షాకాలమున నవి మేఘ గర్జనమునకు, దిరిగి యూడుగు చెట్టు మొదలు చేరునట్లును, సాధ్వి యగు భార్య మానసికముగాఁ దన భర్త నెడఁబాయక యుండునట్లును, నదీజలము సముద్రమును గలసి యేకాకృతినందునట్లును, తీగ వృక్షమును బెనవేసు కొనినట్లును, సూది యయస్కాంతమును జేరునట్లు చిత్త వృత్తి క్రమ పరిణామముతోఁ బశుపతి పాదారవిందములఁ జేరి సుస్థిరముగా నుండు స్థితియే 'భక్తి' యని పెద్దలందురు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ ఆనందాశ్రుభిరాతనోతి పులకం నైర్మల్య తశ్ఛాదనం
వాచా శంఖముఖస్థితైశ్చ జఠరాపూర్తిం చరిత్రామృతైః
రుద్రాక్షైర్భసితేన, దేవ, వపుషో రక్షాం భవద్భావనా
పర్యంకే వినివేశ్య భక్తిజననీ భక్తార్భకం రక్షతి. 62

మ. హర! త్వద్భక్తి విశిష్టమాత. హితరోమాంచంబు, నానందని
ర్ఝర బాష్పంబులఁ గల్గఁ జేయుఁ బయి నైర్మల్యంబు నాచ్ఛాదనన్
స్థిరతన్ గూర్చును. గుక్షినింపు శ్రుతివాగ్మి శంఖ పూర్ణంబుఁ ద్వ
చ్చరి తోద్యత్సుధ బ్రోచు దేహమును భాస్వద్భస్మ రుద్రాక్షలన్
హర సద్ధ్యాన సుతల్పమందునిచి కాపాడింక భక్తార్భకున్. 62

తా. హరా! శంకరా! నీదు భక్తియను శ్రేష్ఠురాలగు జనని యానంద బాష్పములచే శరీరమును బులకింపఁ జేయును. నిర్మలత్వమను వస్త్రమును స్థిరముగా శరీరము పైఁగప్పి సుఖమును గలిగించును. నీదు సచ్చరిత్రమను నమృతమును వేదవాక్కను శంఖము నందుంచి కడుపు నింపును. రుద్రాక్షలు, విభూతి పూతలచే శరీరమును పాడును. శివధ్యానమనెడి మెత్తని శయ్యపైఁ బరుండఁ బెట్టి భక్తుఁడనెడి పసి బిడ్డను గాపాడును.

శ్లో॥ మార్గావర్తిత పాదుకా పశుపతే రంగస్య కూర్చాయతే
గండూషాంబు నిషేచనం పురరిపో ర్దివ్యాభిషేకాయతే,
కించి ద్భక్షిత మాంసశేష కబళం నవ్యోపహారాయతే
భక్తిః కిం న కరోత్యహో వనచరో భక్తావతంసాయతే. 63

చం. పశుపతి కయ్యెఁ బాదముల వాడిన పాదుక కూర్చగా, మహా
యశునకు నయ్యెఁ బుక్కిటి లవాంబువు నా యభిషేక వారియై

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విశదముగాఁ బురారికిటు ప్రేమను భక్షిత మాంస శేషమే
యశనము నయ్యె భక్తి నిటు లాటవికుండు సుభక్తుఁడయ్యెఁ ద
ద్వశమున నున్న భక్తుఁడగు భక్తి కయారె యసాధ్య మేమియా?

తా. ఆహా! శివ భక్తి మహిమ యెంత చమత్కారమయినది? చిరకాలముదారి వెంట బాగుగా నడచి నందున నరిగిపోయిన కాలి చెప్పు, ఆ శ్రీకాళ హస్తీశ్వరునకుఁ గను బొమల నడిమి చోటైనది. పుక్కిలించి యుమిసిన నీరు త్రిపురహరునకు దివ్యమగు నభిషేకజల మాయెను, కొంత తినగా మిగిలిన మాంసఖండ మా జగదీశ్వరునకు మహానైవేద్యమాయెను, మృగాది హింసకుఁడైన యాటవికుఁడు భక్తాగ్రగణ్యుఁడాయెను. ఆహా! భక్తిచే సాధింపఁ జాలని దేమున్నది.

శ్లో॥ వక్షస్తాడన మంతకస్య, కఠినాపస్మార సంమర్దనం
భూభృత్పర్యటనం, నమత్సుర శిరః కోటీర సంఘర్షణం,
కర్మేదం మృదులస్య తావక పద ద్వంద్వస్య గౌరీ పతే!
మచ్చేతో మణి పాదుకా విహరణం శంభో! సదాంగీ కురు. 64

మ. యమ వక్ష స్థల తాడనంబు. గఠినంబౌ నా యపస్మార సం
యమనంబున్, గిరిభాగ పర్యటనమున్నా సన్న మద్దేవతా
సముదాయోరు శిరః కిరీట ఘటనా సంఘర్షణంబున్, శివా!
అమలోదార భవత్పదాబ్జ యుగళీ వ్యాపారమౌ మన్మనో
విమలోద్యన్మణి పాదుకా విహరణంబే సల్పు మెల్లప్పుడున్. 64

తా. ఓ శివా! యముని వక్ష స్థలమును దన్నుట, అతి కఠినుండగు నపస్మారాసురుని మర్దించుట, గిరులపై సంచరించుట, నమస్కరింపవచ్చిన

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేవతాదుల కిరీటముల రాపిడిని సహించుటయును. మృదులములగు నీ పాదము లొనరింపవలసిన పనులు. ఈ కఠిన కృత్యములు కోమలములగు నీ పదములకుఁ గ్లేశమును గలిగించును. అందు వలన నా మానసమను స్వచ్ఛమగు మణి పాదుకలను దొడిగికొని యెల్లప్పుడు హాయిగా విహరింపుము.

శ్లో॥ వక్షస్తాడన శంకయా విచలితో వైవస్వతో నిర్జరాః
కోటీరోజ్జ్వల రత్నదీప కలికా నీరాజనం కుర్వతే
దృష్ట్వా ముక్తి వధూస్తనోతి నిభృతా శ్లేషం, భవానీ పతే!
యచ్చేతస్తవ పాద పద్మ భజనం, తస్యేహ కిం దుర్లభమ్? 65

మ. భవదీయాంఘ్రి సరోజముల్ మదిని సద్భక్తిన్ భవానీ పతీ!
ఎవ డర్చించి భజించునో యతని నెందేనిన్ యముండారయన్
శివ! తద్వక్షముఁ దన్నె దంచు జను నాశ్లేషించు గాదే! సుము
క్తి వధూ రత్నము దత్కిరీట మణి సద్దీపంబులన్నారతుల్
దివిజుల్ భక్తిని జూప వానికిక సందేహంబె సర్వార్థముల్? 65

తా. ఓ పార్వతీ పతీ! నీ దివ్య పాదారవిందముల సద్భక్తితో నెవడు తన చిత్తమునందు భజించునో యతని నెందేనిఁ జూచినచో నీ వాతని వక్షమునఁ దన్నెదవని భయ విహ్వలుఁడై పారిపోవును. ముక్తి కాంతయు నాతని గాఢముగాఁ గౌగిలించు కొనును. దేవత లందరుఁ బాదములపైఁ బడి మ్రొక్కి, తమ కిరీటముల యందలి మాణిక్య దీపములతో నీరాజనము లిత్తురు. ఇక వానికి సకలార్థములు, సమకూరుట యందు సందేహమేమి యుండును?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ క్రీడార్థం సృజసి ప్రపంచ మఖిలం, క్రీడా మృగా స్తే జనాః
యత్కర్మాచరితం మయాచ భవతః ప్రీత్యై భవత్యేవ తత్,
శంభో! స్వస్య కుతూహలస్య కరణం మచ్చేష్టితం నిశ్చితం
తస్మాన్మామక రక్షణం పశుపతే! కర్తవ్యమేవ త్వయా. 66

శా. నీవీ విశ్వమునున్ సృజింతివిగా నిత్యంబుఁ గ్రీడార్థమై
ధావింపన్ జగ మాటపట్ట యగు నీ ప్రాణులున్ గ్రీడాపశుల్
దేవా! నీ కమిత ప్రియ ప్రదముగాదే నాదు చేష్టాతతుల్
రావే! రక్షణ సేయ నీకు నిది కర్తవ్యంబు గాదే ప్రభూ! 66

తా. ఓ దేవా! నీవీ ప్రపంచము నంతయు నిత్యము నీ వినోదము నకై సృజించు చున్నావు. ఈ జగ మాటపట్ట యగును. ఇందలి ప్రాణి కోటి యంతయు నీకుఁ గ్రీడా మృగములు. నాదు చేష్ట లన్నియు నీకు మిగులఁ బ్రియమును గలిగించునవే కదా! కావున క్రీడా వస్తువులను జాగ రూకతతోఁ జూచుట నీదు కర్తవ్య మగును. ఓ ప్రభూ! నన్ను రక్షణ చేయుట నీ యొక్క ముఖ్య కర్తవ్యమే కదా!

శ్లో॥ బహు విధ పరితోష బాష్ప పూర
స్ఫుట పులకాంకిత చారు భోగ భూమిమ్
చిరపద ఫలకాంక్షి సేవ్యమానాం
పరమ సదాశివ భావనాం ప్రపద్యే. 67

మ. వివిధానంద సదశ్రు పూరకరమున్ బ్రేమాంక రోమాంచ సం
భవ సౌందర్య సుసాధకంబు, సుఖ సౌభాగ్యాప్తి సద్ధామమున్
భవ బాధాహర భవ్య ముక్తి ఫల సంభారార్థి సంసేవ్యమౌ
శివ సద్ధ్యానము శ్రేష్ఠమున్ శరణ మాశింపంగ ధ్యానించెదన్. 67

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. పలు విధములగు నానంద బాష్ప ప్రవాహములఁ గలిగించు నదియుఁ, బ్రస్ఫుటమైన ప్రేమాంక మగు రోమాంచ సంజనితమగు, భక్తికి రమ్యమైన సాధనమును, సుఖ సౌభాగ్య ప్రాప్తికి నిలయమును, సంసార దుఃఖమును బోగొట్టు ముక్తి ఫలమును గోరువారిచే సేవింపఁ బడు నదియును, శ్రేష్ఠమును నగు శివ ధ్యానమునకు శరణాగతుఁడనై ధ్యానించు చున్నాను.

శ్లో॥ అమిత ముదమృతం ముహుర్దుహంతీం
విమల భవత్పద గోష్ఠ మావహంతీమ్
సదయ పశుపతే! సుపుణ్యపాకాం
మమ పరిపాలయ భక్తి ధేనుమేకాం. 68

గీ. అమిత మోదామృతంబును నరయ నిచ్చు
విమల భవదీయ పాదగోష్ఠమున నుండు
పశుపతి! సదయ! మత్పుణ్య ఫలమునైన
భక్తి ధేనువుఁ బాలింపు ముక్తి నిమ్ము. 68

తా. ఓ పశుపతీ! నీవు కరుణామయుఁడవు. నా పూర్వ పుణ్య ఫలితముగా భక్తి యను మంచి గోవు నాకు లభించినది. అది యపరిమితానందామృత రూప మగు పాలను మాటి మాటికి నిచ్చును. విమలములగు నీ పాదములను గోశాల యందుండును. ఈ భక్తి ధేనువును బాలించుచు మోక్షమును బ్రసాదింపుము.

శ్లో॥ జడతా పశుతా కళంకితా
కుటిల చరత్వం చ నాస్తి మయి దేవ!
అస్తి యది రాజమౌళే!
భవదాభరణస్య నాస్మి కింపాత్రమ్? 69

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉ. చారు శశాంక శేఖర! ప్రసన్న మనోహర సర్పహార, వి
స్ఫార మహాకురంగధర! స్వామి! జడత్వ పశుత్వ వక్ర సం
చార కళంక భావములు సద్గతి లేవిక నా మనంబునన్
జేరియు నున్న నేనిక విశిష్ట విభూషణమై వెలుంగనే? 69

తా. ఓ చంద్రశేఖరా! ప్రసన్న మనోహరోరగ విభూషణా! మృగధరా! నా యందు జడత్వముగాని, పశుత్వముగాని, కళంకతగాని కుటిలత్వముగాని నా మనస్సునందు లేవు. ఒకవేళ యున్నచో శంకరా! నేను నీ కాభరణముగా నయ్యెడి వాడనే కదా!

శ్లో॥ అరహసి రహసి స్వతంత్ర బుద్ధ్యా
వరివసితుం సులభః ప్రసన్న మూర్తిః
అగణిత ఫలదాయకః ప్రభుర్మే
జగదధికో హృది రాజశేఖరోఽస్తి. 70

ఉ. అందరి లోననైనను, రహస్యముగాగ, స్వతంత్ర బుద్ధి నా
నందముఁ గూర్చు సేవ్యుఁ డగు నాథుఁడగణ్య ఫలప్రదాతయున్
సుందర రాజశేఖరుఁడు, స్తుత్యుఁడు, నిత్యుఁడు, సుప్రసన్న స
ద్వందిత దివ్య మూర్తియును స్వాంత గృహంబున వెల్గు నెప్పుడున్.

తా. బహిరంగముగాఁ బది మందిలోఁ గాని, ఏకాంతమునఁ గాని స్వతంత్ర బుద్ధితో సేవింపఁ దగిన వాడు, ఆనందమును గూర్చు వాడు, అగణ్యములగు ఫలములఁ బ్రసాదించువాడు, స్తుతింపఁ దగినవాడు, నిత్యము నుండువాడు, సుప్రసన్నుఁడును, చంద్రశేఖరుఁడును, నగు శంకరుఁడు నా హృదయ సదనమునందు, నమస్కరింపఁబడుచు నిరంతరము వెలుగుచుండును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ ఆరూఢ భక్తి గుణ కుంచిత భావ చాప
యుక్తైః, శివస్మరణ బాణ గణై రమోఘైః
నిర్జిత్య కిల్బిష రిపూన్ విజయీ సుధీంద్రః
సానంద మావహతి సుస్థిర రాజ్యలక్ష్మీమ్. 71

చం. పరగ సుధీంద్రుఁడున్ బరమ భక్తి గుణంబున భావ చాప
వఱలగ వంచి మించి, శివ పావన నామ జప ప్రవృద్ధ భా
స్వరశరముల్ నిగిడ్చి, బహు పాప విపక్షులనే జయించి సు
స్థిర వర రాజ్యలక్ష్మి సుఖ సిద్ధినిఁ బొందును శాశ్వతంబుగన్. 71

తా. లోకమున వీర వరుఁ డగు రాజు ధనుర్బాణములతో శత్రు రాజులను జయించి, రాజ్య లక్ష్మినిఁ బొంది సార్వభౌముఁడై నట్లు, విద్వాంసులలో శ్రేష్ఠుఁడు, ఆరూఢ మగు విశిష్టమైన, భక్తియను నల్లె త్రాటితో నంతః కరణ వృత్తి ధనుస్సుగ నమర్చి, దాని యందు శివ స్మరణమును, బాణముగా నెక్కుపెట్టి, పాపములను శత్రువులను జయించి, పరమానంద ముతోఁ బరమేశ్వర సారూప్య లక్ష్మిని. శాశ్వతమగు సుఖ సిద్ధినిఁ బొందును.

శ్లో॥ ధ్యానాంజనేన సమవేక్ష్య తమః ప్రదేశం
భిత్వా మహాబలిభి రీశ్వర నామ మంత్రైః,
దివ్యాశ్రితం భుజగ భూషణ ముద్వహంతి
యే పాద పద్మ మిహ తే శివ తే కృతార్థాః. 72

చం. వరశుభరూప! సాంబ! భవ భావన కజ్జల మద్ది కన్నుల
న్నరపి తమః ప్రదేశము శివామల నామ సుమంత్ర పూజలన్
సురనికరాశ్రితంబు, నహి సుందర హార సుశోభితంబు నా
చిర భవ దంఘ్రి పద్మమునుఁ జేకొను వాడె కృతార్థుఁడౌఁ గదా! 72

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. మంగళ స్వరూపా! శివా! నిధుల నరయు వాడు కన్నుల కంటు మును బెట్టుకొని, నిధినిఁ గనుగొని, యచట నిధిని రక్షించు దేవతలఁ బూజించి, త్రవ్వి యా నిధినిఁ గొని ముద మందినట్లు, భక్తుఁడు శివ ధ్యానమను గాటుకతో మీ పాద పద్మ నిధినిఁ గనుగొని, మీ నామ మహా మంత్రములను బలియొనర్చి, యజ్ఞానమును దొలగించి, విబుధాశ్రితమును, భుజగ భూషితమును నగు మీ పాద పద్మములఁ గొని కొలిచి జన్మ సాఫల్యముగాఁ బరమానంద మొందును.

శ్లో॥ భూదారతా ముదవహద్యదపేక్షయా శ్రీ
భూదార ఏవ కిమత స్సుమతే! లభస్వ
కేదార మాకలిత ముక్తి మహౌషధీనాం
పాదారవింద భజనం పరమేశ్వరస్య. 73

మ. సుమతీ! శ్రీసతి భూసతీ పతియు విష్ణుండే వరాహావతా
రమునున్ దాల్చియు భర్గు పాదములఁ జేరంగా శ్రమించెం గదా!
ప్రమదం బందుచుఁ గోరు ముక్తి వర సంధావ్యౌషధీ క్షేత్రమౌ
ప్రమధా ధీశ్వర పాద పద్మముల సంప్రార్థించి సేవింపుమా! 73

తా. ఓ సుమతీ! శ్రీదేవియు, భూదేవియు, సతులుగాఁ గల శ్రీ మహా విష్ణువు సహితము, నా మహా దేవుని పాద సందర్శనమునకై వరాహావతారమును దాల్చి పలు విధములగు కష్టముల కోర్చినాడు. సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యములను, ముక్తి మహౌషధులు పండించు పరమేశ్వర పాదారవిందము లనెడి కేదారమును జక్కఁగా సేవింపుము.

శ్లో॥ ఆశాపాశ క్లేశ దుర్వాసనాది
భేదోద్యుక్తై ర్దివ్యగంధై రమందైః

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆశా శాటీ కస్య పాదారవిందం
చేతః పేటీం వాసితాం మే తనోతు. 74

మ. ప్రమదంబొంద దిగంబరోగ్ర హర సద్భవ్యాంఘ్రి పద్మంబులున్
సమథావంబున, దుష్ట క్లేశముల, నాశాపాశ దుర్వాసనా
సమతాపంబులఁ బాప బంధముల సంశాంతింపగాఁ జేసి మ
త్స్వమనః పేటిన దివ్య గంధముల సంశుద్ధంబుగాఁ జేసెడున్. 74

తా. దిగంబరుఁడగు పరమేశ్వరుని యొక్క పాదారవిందము నా హృదయ పేటిక యందలి యాశాపాశములు, పంచ క్లేశములు, మున్నగు దుర్వాసనలఁ బోగొట్టి సత్పరిమళ భరితముగా నొనరించుఁగాక! పరమేశ్వ రుని యొక్క దివ్య పాదారవిందములు నా హృదయము నందెడఁబాయ కుండుగాక! యని తాత్పర్యము.

శ్లో॥ కల్యాణినం సరస చిత్ర గతిం స వేగం
సర్వేంగితజ్ఞ మనఘం ధ్రువ లక్షణాఢ్యం,
చేత స్తురంగ మధిరుహ్య చరస్మరారే
నేత స్సమ స్త జగతాం వృషభాధిరూఢ! 75

గీ. వృషభ వాహన! కల్యాణి విజ్ఞమైన
సరస మౌ చిత్ర గతియును సాధువేగ
అరయ సర్వేంగితజ్ఞంబు ననఘమైన
మానసాశ్వముపై జరింపగ రమ్మ, 75

తా. వృషభ వాహన! నా మనస్సొక శుభ లక్షణములు గల మంచి గుఱ్ఱము. అది సల్లక్షణములు గలది. విజ్ఞానము గలది. సరసమైనది. చిత్ర

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విచిత్రములగు నడకలు కలది. వేగముతోఁగూడినది. అందరి యింగితములనెరింగినది. పాప రహితమైనది. కావున నా మనస్సను మంచి గుఱ్ఱము నధిరోహించి సంచరింపుము,

శ్లో॥ భక్తిర్మహేశ పదపుష్కర మావసంతీ
కాదంబినీవ కురుతే పరితోషవర్షమ్,
సంపూరితో భవతి యస్య మనస్తటాక
స్తజ్జన్మసస్య మఖిలం సఫలం చ నాన్యత్. 76

చం. హర చరణామలాంబరము నందున భక్తి పయోదమాలికల్
సురుచిర శోభతో నిలిచి చోద్యముగా సుఖ దివ్య వృష్టినిన్
గురియగ దాననే పురుష కోమల మానస సత్తటాకమే
వఱలుచు నిండు పండుగదః వానికి జన్మ సుసస్య సంపదల్. 76

తా. పరమ శివుని పాద పద్మములని యెడి యాకాశమున భక్తి మేఘమాలిక వలె వ్యాపించినదై దివ్యమగు నానంద వర్షమును గురియును. అట్టి యా వర్షము వలననే పురుషుని మానస సరోవరమంతయు నిండునో వాని జన్మమను సస్యము సఫలమగును. శివపాదారవిందముల భక్తి లేక యానందము గలుగుట దుర్లభము.

శ్లో॥ బుద్ధిస్థిరా భవితు మీశ్వర పాదపద్మ
సక్తా వధూ ర్విరహిణీవ సదా స్మరంతీ,
సద్భావనా స్మరణ దర్శన కీర్తనాది
సమ్మోహితైవ శివమంత్ర జపేన వింతే. 77

మ. కరుణాసాగరః శంకరాః విరహిణీ కాంతా విభంబై నిరం
తరమున్ శ్రీ శివ నామమున్ దలచుచున్ స్థైర్యంబు నొందం భవ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చ్చరణాబ్జంబులఁ గోరుచున్ సతతమున్ సంరక్తిఁ గీర్తించుచున్
స్మరణన్ సల్పుచునుండు బుద్ధి సతినిన్ సౌఖ్యంబుతోఁ బ్రోచుమా.

తా. కరుణా సముద్రుఁడవగు శంకరా! మీ పాదారవిందముల యందాసక్తిఁ గలిగియున్న నా బుద్ధి యనుసతి, భర్తృ వియోగమును బొందిన భార్యవలె నిరంతరము 'శివ' యను మీ నామమును జపించుచు స్థైర్యము నొందుటకై, మీ పాదపద్మములను ధ్యానించుచు, మీ పదముల స్మరించుచు, మీ చరణముల సంరక్తితోఁ గీర్తించుచు స్మరించుచున్నది. అట్టి బుద్ధి సతిని సౌఖ్యములఁ గూర్చి సముద్ధరింపుము.

శ్లో॥ సదుపచార విధిష్వను బోధితాం
సవినయాం సుహృదం సముపాశ్రితాం,
మమ సముద్ధర బుద్ధి మిమాం ప్రభో!
వరగుణే నవోఢ వధూమివ, 78

గీ. సదుపచారంబు లొనరింప సత్త్రపీణ
వినయవతి సముపాశ్రిత విమలచరిత
సర్వ లక్షణ సంపన్న సాధుహృదయ
బుద్ధి యను గన్యఁగైకొని పుణ్యపురుష!
వధువుగా నుద్ధరింపుము వరుఁడ వగుచు. 78

తా. సకలార్థ ప్రదాయకుఁడవగు పరమేశ్వరా, మీ పాదపూజ యందుఁ జక్కని శిక్షణమును బొందినదై, వినయముతోఁ గూడినదై, మంచి యాశ్రయము గలదియై, వినిర్మల చరిత్రయై, సర్వలక్షణ సంపన్నయై, సాధు హృదయయై, యున్న నా యొక్క బుద్ధియనెడి కన్యను వరధర్మముతో వధువుగా గ్రహించి సముద్ధరింపుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ నిత్యం యోగి మనస్స రోజ దళ సంచారక్షమ స్త్వత్క్రమ
శ్శంభో తేన కథం కఠోర యమరాడ్వక్షః కవాట క్షతిః,
అత్యంతం మృదులం త్వదంఘ్రియుగళం హా మే మనశ్చింతయ
త్యేతల్లోచన గోచరం కురు విభో హ స్తేన సంవాహయే. 79

మ. పరమంబౌ వరయోగి మానస మహా పద్మాంగ పత్త్రంబులన్
నిరతంబున్ జరియింప నర్హ మగు గా నీపాద సద్వం ద్వమున్
బరగన్ సాధ్యమె? యా కఠోర యమరాడ్వక్షః కవాటంబునున్
ద్వరగన్ దన్నగ నీదు కోమల పదద్వం ద్వంబుఁ జింతించెదన్
హర! ప్రత్యక్షముఁ జేయవే పదములన్ హ స్తంబుతో నొత్తెదన్. 79

తా. హరా! శంకరా! యోగిజన హృదయ పద్మపత్రముల యందు సంచరింపఁ దగిన కోమలములగు మీ పాదపద్మములు కఠినమగు యముని వక్షః కవాటమును దన్నుటకు సాధ్యమగునా? కోమలములగు నీ పాదారవిందములను నాకుఁ బ్రత్యక్షముఁ గావింపుము. నా కరములతో మెల్లగా వాని నొత్తి సేవించెదను.

శ్లో॥ ఏష్యత్యేష జనిం మనోస్య కఠినం తస్మిన్నటా నీతి మ
ద్రక్షాయై గిరిసీమ్ని కోమల పదన్యాసః పురాభ్యాసితః,
నోచే ద్దివ్య గృహాంత రేషు సుమన స్తల్పేషు వేద్యాదిషు
ప్రాయ స్సత్సు శిలాతలేషు నటనం శంభో! కిమర్థం తవ. 80

మ. భువిలోఁ బుట్టును వీడు వీని హృదయంబున్ జూడఁ గాఠిన్యమౌ
శివః సంచారముఁ జేయగా వలయుఁ దచ్చిత్తంబు నందంచు నీ
వు విచారించియు నన్నుఁగావ గిరిపైఁ బూర్వంబె యీ సత్క్రమం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బు విధిన్ నేర్పితి లేనిచో వరగృహంబుల్ పుష్పశయ్యా తతుల్
సు వితర్దు ల్దగ నుండ నేల గిరిపైఁ జోద్యంబుగా నాట్యముల్? 80

తా. ఓ కైలాసవాసా! సాంబశివా! నీవు నన్ను గూర్చి యీ పురుషుఁడు భూమిలోఁ బుట్టును. వీని హృదయము మిగులఁ గఠిన ముగా నుండును. నేనందు సంచరింప వలసి యుండునని తలంచి కొండ లందుఁ గోమలములగు నీ పాదములతో నడచుట కలవాటు చేసితివి. లేకున్న దివ్యములగు సుందర సౌధములు, పుష్పశయ్యలు, రమ్యములగు వేదికలు నుండగా యీ రాళ్ళపై నీకేల నాట్యముఁ జేయవలసి వచ్చినది?

శ్లో॥ కంచిత్కాల ముమామహేశ భవతః పాదారవిందార్చనైః
కంచి ద్ధ్యాన సమాధిభిశ్చ నతిభిః కంచి త్కథా కర్ణనైః,
కంచి త్కంచి దవేక్షణైశ్చ నుతిభిః కంచి ద్దశా మీ దృశీం
యః ప్రాప్నోతి ముదా త్వ దర్పిత మనా జీవన్ స ముక్తః ఖలు. 81

శా. నీ పాదార్చనఁ గొంతసేపు, నతులన్ నిన్ గొంత సేపారయన్
బ్రాపౌ ధ్యాన సమాధిఁ గొంత తడవున్ బ్రార్థించుచున్ గొంతయున్
నీ పుణ్యార్థ కథల్ వినంగ సమయం బీరీతియుం గొంత ని
న్నాపైఁ జూడ నుమామహేశ! యొక కొంతా చిత్త మర్పించుచు
న్నే పుణ్యాత్ముఁడు దృప్తినందు సతడే యీ జన్మ ముక్తుండగున్. 81

తా. ఓ మహేశ్వరా! కొద్ది సేపు నీ పాదముల నర్చించుట యందును, గొంత సేపు నీకు నమస్కారముల తోడను, గొంత తడవు నీ ధ్యాన సమాధి యందును, గొంత కాలము నిను బ్రార్థించుచుఁ గొంత తడవు నీ దివ్య కథ లాలించుట యందును, గొంత సమయము నీ దివ్య మంగళ విగ్రహమును జూచుట యందును నెవడు తన చిత్తమును నీ యధీనముఁ గావించి వ్యవహరించునో యతడు బ్రతికియుండగనే ముక్తుఁడగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ బాణత్వం వృషభత్వ మర్ధవపుషా భార్యా త్వ మార్యాపతే!
ఘోణిత్వం సఖితా మృదంగ వహతా చేత్యాది రూపం దధౌ,
త్వత్పాదే నయనార్పణం చ కృతవాన్ త్వద్దేహ భాగో హరిః
పూజ్యా త్పూజ్య తరస్స ఏవహి నచే ల్లోకేవా తదన్యోఽధికః 82

శా. ఆర్యానాయక! విష్ణువే విశిఖమై యానందియై ఘోణియై
భార్యా రూపమునై, మృదంగ వహుఁడై భాస్వత్సఖీ రూపమై
పర్యంబౌ, భవదంగ భాగమయి, త్వత్పా దాశినేత్రార్పణన్
గార్యోదారత బ్రహ్మముఖ్య సుర సంఘంబందు సంపూజ్యుఁ డౌ,
నార్యారాధ్యులఁ బూజ్యవర్యుఁడు హరుండప్పొండు సర్వోన్నతిన్. 82

తా. ఓ పార్వతీ నాయక! శ్రీహరి త్రిపురసం హార కాలమున నీకు బాణమాయెను. వృషభమై నీకు వాహనమాయెను. నీ పాద సందర్శనము నకై వరాహమాయెను, ఆర్యారూపమున నీ కర్ధాంగ లక్ష్మి యయ్యెను, నీ వానంద తాండవమాడునపుడు నీకు మద్దెల వాయించు వాడాయెను, జగన్మోహినీ రూపమున మిత్రమాయెను, నీ దేహమున నొక భాగమా యెను. సహస్ర పద్మములతోఁ బూజించునపుడు ఒక కమలము తక్కువ కాగా తన నేత్రమును మీ పాదముల యందర్పించి యుండెను, ఇట్లు శ్రీహరి మీ యర్ధాంగ సంగి యగుట వలననే బ్రహ్మాదు లందరికన్నఁ బూజ్యతరుఁడయ్యెను, హరుఁడు పూజ్యతముఁడని తెలియును,

శ్లో॥ జనన మృతియుతానాం సేవయా దేవతానాం
న భవతి సుఖలేశ స్సంశయో నాస్తి తత్ర,
అజని మమృతరూపం సాంబ మీశం భజంతే
య ఇహ పరమ సౌఖ్యం తేహి ధన్యా లభంతే. 83

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మ. జననంబున్ మరణబునుం గలిగి నాశంబొందు బ్రహ్మాదులన్
వినుతింపన్ ఫలమేమి? సౌఖ్యములు సేవింపంగఁ బ్రాప్తించునే?
యను మానంబును లేద జన్మ నమృతున్ సాంబున్ మహేశున్
భజిం
చిన సర్వోన్నతి మోక్ష సౌఖ్యములు సంసిద్ధించు జన్మంబునన్. 83

తా. జనన మరణములు గలిగి నశియించు బ్రహ్మాదులను సేవించుట వలన సుఖమే కొంచెమైనను గలుగదు. ఇది నిశ్చయము. పార్వతీ సమేతుఁడును, బరమేశ్వరుఁడును! జనన మరణములు లేని వాడును, బరమానంద ప్రదుఁడును నగు శివుని నీ శరీరముండగనే సేవించినచోఁ గృతార్థులై మోక్షానందముఁ బొందుదురు.

శ్లో॥ శివ! తవ పరిచర్యా సన్నిధానాయ గౌర్యా
భవ! మమ గుణ ధుర్యాం బుద్ధికన్యాం ప్రదాస్యే
సకల భువన బంధో! సచ్చిదానంద సింధో!
సదయ! హృదయగేహే సర్వదా సంవసత్వమ్. 84

గీ. పార్వతీ సతి తోడను బాయకెపుడు
నిన్ను సేవింప నీదు సన్నిధిని నుండ
ఘన గుణాన్విత మద్బుద్ధి కన్య నిత్తు
సచ్చిదానంద సింధు! ఓ సకలబంధు!
సదయ! వసియింపుము హృదయ సదనమందు. 84

తా. ఓ సచ్చిదానంద సాగరా! శంకరా! సకల భువనములకు బంధువైనవాడా! పార్వతీ దేవితోఁగూడి నిన్ను వీడక నిరంతరము సేవించుట కొఱకు, నీ యొక్క సన్నిధి యందుండుట కొఱకు, సకల సద్గుణ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వతియగు నా బుద్ధి యను గన్యను నీకు సమర్పింతును. నీవు నా హృదయ సదన మందు నిరంతరము నివసింపుము.

శ్లో॥ జలధి మథన దక్షో నైవ పాతాళభేదీ
నచ వన మృగయాయాం నైవ లుబ్ధః ప్రవీణః,
అశన కుసుమ భూషా వస్త్రముఖ్యాం సపర్యాం
కథయ కథమహం తే కల్పయానీందు మౌళే. 85

చం. జలనిధి నిన్ మథింపఁ గల శక్తియు లేదల నాగలోకమున్
జెలగి విభేదనం బొనరఁ జేయగఁ జాలను వేటకై వనం
బులఁ జరియింపఁ జాలనిక భోజన పుష్ప విభూషణాంశుకం
బుల నెటులిత్తునో? యురగ భూషణ! చెప్పుము చంద్రశేఖరా! 85

తా. ఓ చంద్రశేఖరా! పన్నగ భూషణా! సముద్రమును మథింపఁ గల సామర్థ్యము నాకు లేదు. నీకుఁ బ్రీతి కరమగు హాలాహలాహారము గాని, తలపూవుగాఁ జంద్రునిఁ గాని యీయఁ జాలను. పాతాళమును భేదింపఁ జాలను, నీ కిష్టమైన యురగ భూషణము నెట్లీయఁ గలను? వనములఁ జరియించుచు వేటాడఁ జాలను. నీ కింపగు గజచర్మమును వస్త్రముగా నెట్లు సమకూర్పఁ గలను? దేవా! నిన్ను నేనెట్లు పూజింపఁగలనో చెప్పుము.

శ్లో॥ పూజా ద్రవ్య సమృద్ధయో విరచితాః పూజాం కథం కుర్మహే
పక్షిత్వం నచ వా కిటిత్వ మపి న ప్రాప్తం మయా దుర్లభం,
జానే మస్తక మంఘ్రి పల్లవ ముమాజానే న తేఽహం విభో,
న జ్ఞాతం హి పితామహేన హరిణా తత్త్వేన తద్రూపిణా. 86

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శా. పూజాద్రవ్యము లెల్లఁ గూర్చితిఁ బ్రభూ! పూజింపగా సాధ్యమే?
యీ జన్మన్ గిటి పక్షిరూపముల నేనే తీరుఁ బొందంగ గా
రీ జానీ! భవదంఘ్రిమస్తకము లేరీతి న్నెరుంగన్ ముకుం
దాజుల్ గన్గొనఁ జాలిరే? నిపుణులై యన్వేష ణోద్యుక్తులై. 86

తా. ఓ పార్వతీ మనోహరా! అద్యంత రహితా! శంకరా! పూజా ద్రవ్యము లన్నియు సమకూర్చు కొంటిని. కానీ నిను బూజింప సాధ్యమగునా? నీ శిరస్సును, పాదములును నాకుఁ దెలియవు. ఈ జన్మ యందు హంస రూపమును, వరాహ రూపమును నాకు దుర్లభములు గదా! నాకవి లభించినను ఫలమేమి? ఆ రూపములు దాల్చి నిన్ను వెదకిన బ్రహ్మ విష్ణువులు మాత్రము నీ యాద్యంతములఁ జూడఁ గలిగిరా?

శ్లో॥ అశనం గరళం ఫణీ కలాపో
వసనం చర్మ చ వాహనం మహోక్షః,
మమ దాస్యసి కిం కిమస్తి శంభో
తవ పాదాంబుజ భక్తిమేవ దేహి. 87

గీ. గరళ మోగిరము ఫణులాభరణ చయము
వసన మజినము వృషభంబు వాహనంబు
నాకుఁ బ్రియమైన దేమియు నీకుఁ గలదు?
ఇమ్ము నీ పద భక్తి ఏ మీయఁగలవు?
భర్గ! భవహర! శంకరా! భాసురాంగ! 87

తా. ఓ భవహరుఁడ వగు శంకరా! నీకా హారము విషము. నీ యాభరణములు సర్పములు. నీకు వస్త్రము గజ చర్మము. నీ వాహనము వృషభము. నాకుఁ బ్రియమైన వస్తువు నీ కడ నేమియు లేదు. నీ పాదా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రవిందములయందు భక్తిని (బసాదింపుము. ఇంతకన్న నీవే మీయఁ గలవు?

శ్లో॥ యదా కృతాం భోనిధి సేతుబంధనః
కరస్థలాధః కృత పర్వతాధిపః
భవాని తే లంఘిత పద్మ సంభవ
తదా శివా ర్చాస్తవ భావన క్షమః. 88

ఉ. వారిధి కెప్పుడింక హరః వారధిఁ గట్టెదనో? కరంబునన్
ధీరత నద్రిరాజమును దేకువనెప్పుడధః కరింతునో?
వారిజగర్భు మించఁగల వాడనా యెప్పుడు? నీదు పూజకై
చేరి నుతింపగన్ దలపఁ జిత్తమునన్ క్షముఁ డౌదు నప్పుడున్. 88

తా. ఓహరా! నేనెపుడు సముద్రమునకు సేతువుఁ గట్టిన శ్రీరాముఁడ నగుదునో? అఱ చేతిలోఁ బర్వత రాజము నణచిన యగస్త్యుఁడ నయ్యెదనో? బ్రహ్మ దేవుని మించిన శక్తిఁ గలవాడ నయ్యెదనో క్రమముగా నీ పూజాస్తోత్ర ధ్యానములు చేయుటకు సమర్థుఁడ నయ్యెదను.

శ్లో॥ నతిభి ర్నుతిభి స్త్వమీశ పూజా
విధిభి ర్ధ్యాన సమాధి భి ర్న తుష్టః
ధనుషా ముసలేన చాశ్మభిర్వా
వదతే ప్రీతికరం తథా కరోమి. 89

గీ. నతుల ధ్యాన సమాధుల నుతులచేత
నర్చనంబుల సంతృప్తి నందవైతి,
వింటఁ బూజింపనా? రాళ్ళ విసరి శర్వః
ముసల మునఁ బూజసలుపనా ముదము గలుగఁ
బ్రీతికరమైన దేదియో వేగఁ దెలుపు. 89

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శర్వా! నీవు నమస్కారము చేఁగాని, ధ్యాన సమాధుల చేతఁ గాని, స్తోత్రముల చేతఁగాని, పూజా విధానముల చేతఁగాని సంతృప్తినిఁ బొందవైతివి. పురాణ గాథలందు నీకుఁ బ్రీతికరములైన వింటి దెబ్బలచేఁ బూజింపనా? రోకటి పోటులతోఁ బూజింతునా? లేక రాళ్ళు రువ్వుచు నీకు సంతోషము గలుగునట్లుగాఁ బూజింపనా? ఇందు నీకేది ప్రియమైనదో నాకుఁ దెలుపుము.

శ్లో॥ వచసా చరితం వదామి శంభో!
రహ ముద్యోగ విధాసు తేఽప్రసక్తః
మనసాఽకృతి మీశ్వరస్య సేవే
శిరసా చైవ సదాశివం నమామి. 90

చం. తెలియవు శంభు! యోగములు, లేకువఁ జిత్తము సుస్థిరంబుగన్
నిలువదు, వాగ్విధానముల నీ చరితంబును సంస్తుతించెదన్
దలచుచు నీదు రూపమును దండ్రి! మనంబునఁ ద్వత్పదాబ్జముల్
చెలఁగి శిరంబు చే నతిని సేవయొనర్చెదనే సదాశివా! 90

తా. ఓ సదాశివా! ఉత్తమములైన శివ యోగములు నాకుఁ దెలియవు. నా యొక్క చిత్తము స్థిరముగా నీ యందు నిలుచుట లేదు. కావున వాక్కులతో మీ దివ్య చరిత్రమును నోరారఁ గీర్తించెదను. మనస్సునందు మీ రూపమును దలంచుచు నిత్య సుఖ స్వరూపుఁడవైన నీ పాదారవిందములకు శిరముతో నమస్కరించుచు నిత్యము సేవించెదను.

శ్లో॥ ఆద్యాఽవిద్యా హృద్గతా నిర్గతాసీ
ద్విద్యా హృద్యాహృద్గతా త్వత్ప్రసాదాత్
సేవే నిత్యం శ్రీకరం త్వత్పదాబ్జమ్
భావే ముక్తేర్భాజనం రాజమౌళే. 91

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీ. అద్యమౌ హృద్గతా విద్య యంతరించె
హృద్గతంబయ్యె నీ దయన్ హృద్యవిద్య
రాజశేఖరా! మోక్షసద్భా జనములు
శ్రీకరామల పదముల సేవఁజేతు, 91

తా. ఓ రాజశేఖరా! నీ యనుగ్రహము వలన ననాదిగా నా హృదయము నందా వరించి యున్న యజ్ఞానము తొలగి పోయినది. మనోహరమగు జ్ఞానము హృదయము నలంకరించినది. మోక్ష ప్రదములును, సంపత్కరములును నగు, నీ పాదారవిందములను నా హృదయమునందు సేవింతును.

శ్లో॥ దూరీ కృతాని దురితాని దురక్షరాణి
దౌర్భాగ్య దుఃఖ దురహం కృతి దుర్వచాంసి,
సారం త్వదీయ చరితం నితరాం పిబంతం
గౌరీశ మామిహ సముద్ధర సత్కటాక్షైః. 92

చం. పరగ లలాట మందజుఁడు వ్రాసిన వ్రాతల దుష్ఫలంబు లా
దురితములున్ దురంత చిర దుఃఖములున్ దుర దృష్ట దైన్యముల్
హర! దురహంకృతి న్నెనయు నప్రియ దుర్వచనాళి బాసె నీ
చరితముఁ గ్రోలు నన్నుఁగని సత్కరుణంబున నుద్ధరింపుమా! 92

తా. ఓహరా! గౌరీ ప్రియా! బ్రహ్మ లలాట మందు వ్రాసిన దుష్టలిపిఫల సూచకములును, పాప కర్మముల వలనఁ గలిగిన, దురదృష్టము దుఃఖము, దురహంకారము తోఁగూడిన దుర్వచనములును దొలగి పోయినవి. నీ దివ్య చరిత్రమును దనివితీరఁ గ్రోలుచున్న నన్ను నీ కరుణా కటాక్షములతో నుద్ధరింపుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ సోమ కళాధర మౌళౌ
కోమల ఘన కంధరే మహామహసి,
స్వామిని గిరిజానాథే
మామక హృదయం నిరంతరం రమతామ్. 93

చం. శిరమునఁ జంద్ర రేఖయును జెల్వుగ కోమల నీల మేఘ సుం
దరవర కంధరంబు నధినాయక మౌనది పార్వతీ సతీ
హారయుత రూప శోభిత మహా మహితంబగు జ్యోతి యందునన్
స్థితముగ నాదు మానసము జేరి రమించెడు గాక యెప్పుడున్. 93

తా. శిరము నందుఁ జంద్ర రేఖయును, గోమలమైన మేఘము వంటి కంధరమును గలిగి సర్వనియామక మైనదియుఁ పార్వతీ పరమేశ్వర రూపముతో శోభిలుచున్న మహా మహిమాన్వితమగు పరం జ్యోతి స్వరూపమైన పర బ్రహ్మమునందు నా మానసము నిరంతరము విహరించు చుండుఁ గాక!

శ్లో॥ సా రసనా తే నయనే
తావేవ కరౌ స ఏవ కృత కృత్యః
యా యే యౌ యో భర్గం
వదతీ క్షేతే సదార్చతః స్మరతి. 94

గీ. శివుని సద్భక్తి భజియించు జిహ్వ జిహ్వ
హరుని బూజించు కరములు గరములరయఁ
గాలుఁ గనియెడి కన్నులు గన్నులలర
శర్వు నిత్యంబు స్మరియించు జన్మ జన్మ. 94

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తా. శివుని సద్భక్తితోఁ గీర్తించు నాలుకయే నాలుక, హరునిఁ బూజించు చేతులే చేతులు, శంకరునిఁ గాంచు కన్నులే కన్నులు, శర్వుని నిత్యము స్మరియించు జన్మమే జన్మము.

శ్లో॥ అతి మృదులౌ మమ చరణా
వతి కఠినం తే మనో భవానీశ।
ఇతి విచికిత్సాం సంత్యజ
శివ కథ మాసీద్గి రౌ తథా వేశః. 95

ఉ. నాదు పదంబులున్ మృదుల నవ్య సు పల్లవ సుందరంబు లౌ
నీదు హృదంతరంబు, ఘన నిష్ఠుర మౌనను సందియంబునే
యాదర మొప్ప వీడుమ యుమాధిప। యట్లగుచో శివా। యెటుల్
మేదుర శీతశైలమున మేలిమితో వసియించుచుందువో? 95

తా. శివా। భవానీ ధవా। నా పాదములు మిగుల కోమలములైన నవ పల్లవ సుందరములు. నీదు హృదయము మిగుల కఠోరమైనది. అను సందేహమును వదలుము. అట్లయినచో శివా। నీవా కఠినమగు పర్వతము మీద పార్వతీ సమేతుఁడవై యెట్లు నివసించుచుంటివి?

శ్లో॥ ధైర్యాం కుశేన నిభృతం
రభ సాదా కృష్య భక్తి శృంఖలయా,
పురహర। చరణాలానే
హృదయ మదేభం బధాన చిద్యం త్రైః. 95

గీ. అరయ హృదయ గజమును ధైర్యాం కుశమున
భక్తియను త్రాటఁ జిద్యంత్ర బంధనములఁ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్వత్పదాలానమున వేగఁ బట్టి కట్టు
పురహరా! హరా! వర! స్ఫురదురగ హార. 96

తా. ఓ త్రిపురహరా! హరా! వర! విస్ఫుర దురగ హార! నా మానస మొక మత్త గజము. దానిని బిద్యంత్రముతో నాకర్షించి, ధైర్యాంకుశముతో వశము గావించుకొని, భక్తి యను త్రాటితో మీ పాదములను గట్టు కొయ్యకుఁ గదలకుఁడ గట్టిగాఁ గట్టివేయుము.

శ్లో॥ ప్రచరత్యభితః ప్రగల్భ వృత్యా
మదవానేష మనః కరీ గరీయాన్
పరిగృహ్య నయేన భక్తి రజ్జ్వా
పరమస్థాణుపదం దృఢం నయాముమ్. 97

గీ. స్వేచ్ఛఁ జరియించుఁ బ్రాగల్భ్య వృత్తితోడ
భక్తి యను త్రాట స్థాణు సత్పదము లందు
దృఢముగా నిశ్చలంబుగా దివ్యరూప!
పట్టి బంధింపు మీ చిత్త వారణమును, 97

తా. ఓ దివ్యరూప! నా చిత్తమను మత్త గజము నిలుపుటకు వీలు పడక, విశృంఖలముగా, నలువంకలఁ బరువు లిడు చున్నది. అనునయముగా నుపాయముతో దీనిని నీ భక్తి యను త్రాటితోఁ బట్టి కట్టి పునరావృత్తి రహితమగు బ్రహ్మపదమునందుఁ జేర్పుము.

శ్లో॥ సర్వాలంకార యుక్తాం సరళ పద యుతాం సాధు వృత్తాం సువర్ణాం
సద్భిః సంస్తూయమానాం సరస గుణయుతాం లక్షితాం లక్షణాఢ్యామ్
ఉద్యద్భూషా విశేషా ముపగత వినయాం ద్యోతమానార్థ రేఖాం
కల్యాణీం దేవ! గౌరీ ప్రియ! మమ కవితా కన్యకాం త్వం గృహాణ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సీ. సర్వేశ్వరా! సర్వ సద్వరాలంకార
సహితంబు సద్వృత్త సయుతంబు
సరళ సన్మృదు పద సంభరితార్థ్యంబు
సరస సద్గుణగణ సంభృతంబు
సకల విబుధ వర సంస్తూయ మానంబు
లక్షణాఢ్యంబు సులక్షితంబు
ఉపగత వినయంబు సపగత దోషంబు
భాస్వద్విభూషా ప్రభావితంబు.

గీ. భవ్య సద్వర్ణ పూర్ణ సంభాసురంబు
ద్యోతమానార్థ రేఖయు యోగి వంద్య!
సకల సన్మంగళంబుఁ బ్రశస్తమైన
నాదు సుకవిత్వ కన్యను నాదరమున
స్వీకరింపుము పార్వతీ చిత్తచోర. 98

తా. గౌరీప్రియుఁడవగు సర్వేశ్వరా! ఈ నా కవితా కన్య నాదరముతో స్వీకరింపుము. ఈమె కన్యకా లక్షణములు గలిగి కల్యాణమునకుఁ దగియున్నది. లోకమునఁ గన్య సకలాభరణములఁ గలిగి యుండును. ఇయ్యది సర్వ శబ్దార్థాలంకార శోభితమై యున్నది. కన్యక సాధువృత్త. ఇయ్యదియు మంచి ఛందో వృత్తములతో శోభిలుచున్నది. కన్యక మందగమనముతో నొప్పారును, ఇయ్యది సుబోధములగు మృదుపదములతోఁ గూడి కొనియాడఁ దగియున్నది. కన్యకు సరస మైన సద్గుణము లుండును. దీనికి శృంగారాది రసములును మాధుర్యాది గుణంబు లుండును, శరీర లక్షణముల నెరిగిన వారామెను బ్రశంసింతురు. కావ్యలక్షణ వేత్తలగు విబుధులీ కవితా కన్యను గొనియాడుదురు, సకల సల్లక్షణ సంపత్తి యీ యిరువురికినిఁ గలదు. కన్యక వరులచే వరింపఁ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దగినది, ఇదియుఁ బ్రతిపాద్య వస్తువు గలది, కన్య వినయము గలది, కవిత కవియొక్క వినయమును దెలుపును, కన్య పోగొట్టఁ బడిన దోషములు గలది, ఇది యెట్టి దోషములు లేనిది. కన్యకు సుశీలత్వ మాభరణ విశేషణముగా నొప్పుచుండును. దీనియందు విశేషాలంకారములు ప్రకాశించుచున్నవి. కన్య మంచి రూపముతోఁ గూడి యుండును. కవితా కన్య మంచి వర్ణములతోఁ గూడి యొప్పుచుండును. కన్య యందు భాగ్య రేఖలు స్ఫురించుచుండును, దీనియందబిధా లక్షణముల కందని వ్యంగ్యార్థ పరంపర స్ఫురించును. యోగివంద్యా! యిట్టి మంగళకరమును ప్రశస్తమునైన, నాదు సు కవిత్వ కన్యను బ్రేమతో స్వీకరింపుము.

శ్లో॥ ఇదంతే యుక్తం వా పరమశివ! కారుణ్య జలధే!
గతౌ తిర్య గ్రూపం తవ పద శిరో దర్శన ధియా
హరి బ్రహ్మాణౌ తౌ దివి భువి చరం తౌ శ్రమయు తౌ
కథం శంభో స్వామిన్కథయ మమ వేద్యోఽసి పురీతః. 99

శా. కారుణ్యాంబుధి! నీదు పాద శిరముల్ గాంచంగ భూ వ్యోమ సం
చారంబుల్ బహు పక్షి రూపముల నిష్ఠా పూర్ణులై సల్పియున్
రారే వెన్కకు వ్యర్థులై హరివిధుల్ ప్రత్యక్షముం గాక నీ
వేరీతిన్ గనుపింతువో తెలుపవే యీ దీను బ్రోవన్ శుభా
కారా! యుక్తమె భక్తపాలనము నీ కర్తవ్యమౌ శంకరా! 99

తా. శంకరా! నీ పాద సందర్శనమునకై వరాహ రూపమును దాల్చి శ్రీహరియు, శిరో దర్శనమునకై హంస రూపమును ధరించి బ్రహ్మయు పశు పక్షి రూపములతో భూమ్యంతరిక్షముల యందంతట తిరిగి విసిగి వేసారి ఫలము లేక వెనుకకుఁ దిరిగి వచ్చిరి. పరమశివా! మీరు ప్రసన్నులై

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దీనుఁడనగు నన్నెట్లు బ్రోతురో తెలుపుడు, శుభాకారా! భక్త పాలనము నీ కర్తవ్యమే కదా!

శ్లో॥ స్తోత్రేణాల మహం ప్రవచ్మి న మృషా దేవా విరించాదయః
స్తుత్యానాం గణనా ప్రసంగ సమయే త్వామగ్ర గణ్యం విదుః
మాహాత్మ్యాగ్ర విచారణ ప్రకరణే ధానాతుషస్తోమ వ
ద్ధూతాస్త్వాం విదురుత్త మోత్తమ ఫలం శంభో! భవత్సేవకాః. 100

ఉ. చాలిక స్తోత్రముల్ శివ! య సత్యము లాడను బ్రహ్మ ముఖ్య దే
వాలియు స్తుత్య సద్గణన స్వామి! యెరింగిరి యగ్రగణ్య స
త్వాలునిగా నినున్ మహిత భవ్య విచారణ సారహీన మౌ
తాలును బోవ నుత్తమ సుధాన్యము వోలె నెరుంగరే నినున్. 100

తా. శివా! యీ స్తోత్రము లిక చాలును. పెక్కుమాట లేల? నేన సత్యముఁ జెప్పుటలేదు. బ్రహ్మాదు లగు ముప్పది మూడు కోట్ల దేవత లును స్తోత్రార్హులను లెక్కించు నపుడు నిన్ను సర్వ శ్రేష్ఠునిగా గుర్తిం చిరి. సృష్టి స్థితి లయ సామర్థ్య రూపమైన మాహాత్మ్యమును గుఱించి చర్చించు నపుడి తరు లెల్లరుఁ దూర్పారఁ బట్టగా గాలికిఁ గొట్టుకొని పోయిన పొట్టు దిబ్బలు కాగా సారమైన ధాన్యము వలె శేషించిన పరతత్త్వమవగు నిన్నుత్తమోత్తమునిగాఁ దెలిసికొనిరి స్వామీ! బ్రహ్మాదు లందరు మీకు సేవకులే కదా!

ఓం తత్సత్

శ్రీ పరమేశ్వరార్పణమస్తు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గ ద్య ము

ఇది శ్రీసీతారామచంద్ర కరుణా కటాక్ష సంప్రాప్తకవిత్వ హృద్య విద్యా విచిత్ర, ఆపస్తంభసూత్ర,కౌండిన్యస గోత్ర పవిత్ర, లక్ష్మీనరస మాంబికా వేంకయ శర్మ సుపుత్ర, దేవులపల్లి వంశపయః పారావార సంపూర్ణ పూర్ణిమా సుధాకర, సకలగుణరత్న రత్నాకర, విద్వజ్జన విధేయ, చెంచు సుబ్బయ్యశర్మ నామధేయ ప్రణీతంబయిన "శ్రీమదాంధ్ర శివానంద లహరి" యను శ్రీమదాది శంకరా చార్య వర్య కృత "శివానంద లహరి" కి తాత్పర్య సహిత హృద్యపద్యాను వాదంబు సర్వంబును సంపూర్ణంబు.

ఓం త త్స త్

శ్రీ ప ర మే శ్వ రా ర్ప ణ మ స్తు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

—0—

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమదాంధ్ర శివానంద లహరి

తప్పొప్పుల పట్టిక

వ. సంఖ్య	పేజీ	పద్యము-తాత్పర్యము- శ్లోకము	పాదము	తప్పు	ఒప్పు
1	21	2-వపద్యం	2-వపాదం	నిర్ఘరిణి	నిర్ఝరిణి
2	23	5-వశ్లోకం	1-వలైను	వైద్య	వైద్యే
3	30	15-వశ్లోకం	4-వలైను	నిరత్నం	నిర్యత్నం
4	30	16-వపద్యం	3-వ	ద్వయంబునన్	ద్వయంబునున్
5	30	17-వశ్లోకం	3-వ	పశ్యేయ	పశ్యేయం
6	31	17-వపద తాత్పరము	4-వ లైను	చూపగలను?	చూఁడఁగలను?
7	32	19-వపద్యం	4-వ	కృతార్ధుండవే	కృతార్థుండనే
8	33	20-వపద్యం	1-వ	సుముగా	సుఖముగా
9	37	26-వపద్యం తాత్పర్యం	4-వ	కౌగలించు	కౌగిలించు
10	39	28-వపద్య తాత్పర్యము	4-వ	చరాచరాత్మజ	చరాచరాత్మక
11	39	29-వశ్లోకం	3-వ	దీక్షంమే	వీక్షంమే
12	39	29-వపద్యం	3-వ	పూరమౌ	పూర్ణమౌ
13	41	31-వపద్యం తాత్పర్యం	4-వ	హాలహాల	హాలాహల
14	43	34-వపద్య తాత్పర్యము	2-వ	మహాప్రళ కాలము	మహాప్రళయ కాలము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వ. సంఖ్య	పేజీ	పద్యము-తాత్పర్యము-శ్లోకము	పాదము	తప్పు	ఒప్పు
15	43	34-వపద్య తాత్పర్యం	5	నీవాక్కుఁడలే	నీవాక్కుండవే
16	43	34-వపద్య తాత్పర్యం	6	పరిపూరుండవై	పరిపూర్ణుండవై
17	43	34-వపద్య తాత్పర్యం	6	సంమీక్షించు	సంవీక్షించు
18	44	36-వశ్లోకం	2	కుంబే	కుంభే
19	44	36-వశ్లోకం	2	సంవిత్వలం	సంవిత్ఫలం
20	45	37-వపద్య	3	సుపర్వ	సుపర్వ
21	45	37-వపద్యం	4	నిరంతసుసౌఖ్య	నిరంతరసుసౌఖ్య
22	49	43-వశ్లోకం	4	స్తాహ్నత్వావ	స్త్వాన్నత్వా
23	52	46-వపద్య తాత్పర్యం	5	చుంద్రుని	చంద్రుని
24	52	47-వపద్యం	6	స్రవింప	స్రవియింప
25	55	51-వపద్యం	3	పువస్సాక్షి	పునస్సాక్షి
26	57	52-వపద్యం తాత్పర్యం	1	శంక ధరా।	శంకరాఁ
27	57	52-వపద్యం తాత్పర్యం	1	నీలకంఠా	నీల కంధరాఁ
28	57	52-వపద్యం	4	సేవింబడు	సేవింపఁబడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వ. సంఖ్య	పేజి	శ్లోక పద్య తాత్పర్యము	పాదము	తప్పు	ఒప్పు
29	58	53వ పద్య తా॥	4	భక్తానుహ్రార్ధమైన	భక్తానుగ్రహార్ధమైన
30	58	54వ పద్యం	2	సదర్జితం	సద్గర్జితం
31	58	54వ పద్యం	5	బుద్ధితిన్	బుద్ధతిన్
32	58	54వ పద్య తా॥	4	దారావృష్టి	ధారావృష్టి
33	60	56వ పద్య తా॥	3	మునులు	మునుల
34	64	62వ పద్య తా॥	5	శరీరమును పాడును	శరీరమును గాపాడును
35	67	66వ పద్యం	1	సృజంలివిగా	సృజించితివిగా
36	70	71వ పద్యం	1	చాప	చాపమున్
37	71	72వ పద్య తా।	1	కన్నులకంజ	కన్నులకంజన
38	73	77వ పద్యం	1	విభంబై	విధంబై
39	75	79వ పద్యం	3	సాధ్యయె?	సాధ్యమే॰
40	75	79వ పద్యం	2	యమరాన్వృక్షః	యమరాడ్వృక్షః
41	77	82వ పద్యం	9	సఖీరూపయై	సఖీరూపమై
42	77	82వ పద్య తా॥	2	వృషభయై	వృషభమై
43	85	95వ శ్లోకము	4	తథావేశః	తథాప్రవేశః
44	86	97వ శ్లోకము	1	వృతాశ	వృత్తాశ
45	87	99వ శ్లోకము	4	పురీతః	పురతః

— 0 —

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధర్మ కార్యాలకు వాయిదా వేయకండి

✱ మహాప్రకాశం ✱

ప్రోత్సాహక చందా రు 150-00 లు మాత్రం

ఆస్తిక విజ్ఞ మహాశయులారా !

ఆత్మకళ్యాణంతో లోకకళ్యాణాన్ని సాధించే మహాసంకల్పంతో కంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ నిత్య పారాయణకు సహకరించే స్తోత్ర రత్నాలతో, పూజావిధానాలతో 1988 కార్తీక పూర్ణిమా పర్వదిన శుభాకాంక్షలతో 1/4 క్రౌన్ సైజ్‌లో "దివ్య స్తోత్ర రత్నావళి" బైడ్‌ప్రతిని బహువర్ణ సుందరముఖ చిత్రంతో రమారమి 200 పుటలలో విడుదల చేయదలచినాము. ఈగ్రంథ రత్న ప్రచురణ ప్రచారోద్యమానికి రమారమి 20వేల రూపాయలు వ్యయం కానున్నవి. తమ గోత్ర నామాలపై కార్తీక పూర్ణిమనాడు శ్రీ రాజరాజేశ్వరీ పరదేవతకు జరుగునట్టి లక్ష కుంకుమార్చనలో భాగంగా అష్టోత్తర శత నామార్చన అన్నదాన ప్రసాద వితరణల నిమిత్తమును, స్తోత్రరత్నావళి ప్రచురణ ప్రచారాల నిమిత్తమును రు 150-00 ల వంతున అందజేయు ప్రోత్సాహకులను 200 మందిని చేర్చుకో దలచినాము. ప్రోత్సాహచందా రూ 150-00 లు ఉందగానే తిరుగు టపాలో ఈ క్రింది గ్రంధరత్నాలను రిజిష్టర్ పోస్ట్‌లో పంపుటయేగాక పూజాకుంకుమ, పూజాసిందూరాదులను గూడ అందజేసెదము.

కేవలం వచనంలో	అధ్యాత్మ రామాయణము	రు	30-00
,, ,,	విదుర నీతి	రు	4-00
,, ,,	ప్రహ్లాద చరిత్ర	రు	3-00
,, ,,	ఉపశ్రీ సుందరకాండ	రు	6-00
శ్లోకాలు, వచనంలో	శ్రీ దేవీ మాహాత్మ్యము	రు	10-00
,, ,,	హనుమచ్చరిత్ర	రు	8-00
,, ,,	గాయత్రీ దివ్యశక్తి	రు	16-00
,, ,,	శ్రీలలితాసహస్రమ్(వ్యాఖ్యానంతో)	రు	15-00
పరమార్థవాణి ఆధ్యాత్మిక మాసపత్రిక-సంవత్సరం ఉచితం		రు	25-00
దివ్యస్తోత్ర రత్నావళి (బైండ్‌ప్రతి)		రు	20-00
శ్రీచక్రరాజము-బహువర్ణచిత్రము		రు	2-00

వివరాలకు : పురాణపండ రాధాకృష్ణమూర్తి
ఫోన్ : 6356 29-6-13 రాజమండ్రి - 4

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ACE ABIDES

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మహా వ

ప్రోత్సాహక

ఆస్తిక విజ్ఞ

ఆత్మ

కంఠ



Sri Vidyabharathi Book Centre, Sringeri